సంపుటం 11 సంచిక 210 | Reg 45 Estd No 995

గోలకొండ పత్రిక

హైదరాబాదు గురువారము 26 — 9 — 1957 | సంపాదకుడు ఎన్ నరోత్తమరెడ్డి ఎం ఏ | 4 పేజీలు 7 నయాపైసలు

100650

నా[illegible] ప్రత్యేక రాష్ట్రం మంజూరి

[illegible] 25 నాగాకొండల జిల్లా టూన్‌సాంగ్ ఎరి[illegible]క పాలక యూనిట్‌గా ఏర్పాటుచేసి విదేశా గ[illegible] ఉంచాలనే కోహామాలో సమావేశమై నాగా ఎపుల్స్ మహాసభ చేసిన తీర్మానాన్ని నేడు ప్రధాని నెహ్రూ ఆమోదించారు సాధ్యమైనంత తొందరగా దీనిని అమలు జరపడానికి నెహ్రూ అంగీకరించారు ఈ విషయమై రాజ్యాంగానికి తగు సవరణలతో పార్లమెంట్ నవంబర్—డిసెంబర్ సమావేశంలో ఒక బిల్లు ప్రతిపాదించబడుతుంది గతంలో ప్రభుత్వానికి ఎదురు తిరిగిన వారందరి శిక్షలూ కూడా రద్దు చేయబడుతాయి డా. ఇంకోంగ్లిజ వో నాయకత్వంలో నాగా ప్రతినిధివర్గం నేడు నెహ్రూతో కలసి చర్చలు జరిపింది

ఇండియా అవసరాలకు తగిన వ్యవస్థ

ఇక్కడ ఏర్పడాలని అమెరికా రాయబారి బంగర్

బొంబాయి సెప్టెం 25 భారతదేశంలోని అమెరికా రాయబారి ఎల్ వరు బంగర్ నేడిక్కడ ఇండో—అమెరికా సమితి సమావేశంలో ప్రసంగిస్తూ తాను అమెరికాలో చేసినట్లే ఇండియా తన ప్రత్యేక అవసరాలకు తగిన ఆర్థిక సామాజిక వ్యవస్థను ఎర్పాటు చేసుకోగలదన్నారు అయితే తమ దేశంలోని విధానం అధిక జాతీయ ప్రాచీన సంస్కృతీగల ఈ దేశానికి ఎరిపోదన్నారు అమెరికా భారత దేశలక్ష్యాలలోని పోలికల్ని వివరించి ఉభయ దేశాలూ శాంతి పరిపోషణ ప్రజాస్వామ్య రక్షణకు కృషి చేస్తున్నవని ఆయనన్నారు

పటాస్కర్ సేవేదిక ప్రాతిపదికగ సరిహద్దువివాదపరిష్కారం శాశ్వతంగా, సామరస్యపూర్వకంగా జరుగుతుందని నాడార్ ఆశాభావం

రేపే శ్రీ సంజీవరెడ్డితో హైద్రాబాదులో చర్చలు

మద్రాసు సెప్టెం 25

సెప్టెంబర్ 27 న హైద్రాబాద్‌లో తాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని కలుసుకొన్నప్పుడు ఆంధ్ర-మద్రాసు సరిహద్దు వివాదానికి సంతృప్తికరమయిన అంతిమ పరిష్కారాన్ని సాధించగలననే ఆశాభావాన్ని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ నేడిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ వెలిబుచ్చారు

సెప్టెంబర్ 28 వ తేదీన హైద్రాబాద్‌లో ప్రారంభంకానున్న దక్షిణ జోనల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనడానికి శ్రీ కామరాజ్‌నాడార్ 27 వ తేదీన విమానంలో హైద్రాబాదు చేరగలరు

శ్రీ పటాస్కర్ ఎఫార్ములా ప్రాతిపదికపై తాను శ్రీ సంజీవరెడ్డి సరిహద్దు సమ్యుక్త సంతృప్తికరమయిన పరిష్కారాన్ని సాధించగలమని శ్రీ కామరాజ్ ఆశాభావాన్ని వ్యక్త పరిచారు

వార్త అంటే ఏమిటి?

న్యూఢిల్లీ సెప్టెం 25

వార్తాపత్రికలు ప్రేరేపణను కల్గించే వార్తల్ని ప్రచురించగోరుతాయని ప్రధాని నెహ్రూ నేడు విమర్శించారు

ఒక కుటుంబం మామూలు శాంతియుత జీవనంతో అభివృద్ధిని సాధిస్తుంటే అది వార్త కాదు ఒక కూనీజరిగితే పత్రికలలో పెద్దహెడ్డింగులువస్తాయి అని నెహ్రూ అన్నారు

శాంతియుత జీవనం సహకారం వార్తలకు కావలసిన ప్రేరేపణను కలిగి ఉండవు అందువలన అంతర్జాతీయ వివాదాలపై అతిశయోక్తిగా వార్తలు వస్తాయి అనికూడా నెహ్రూ అన్నారు

హైద్రాబాద్ సెప్టెం 25

సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 1 వరకూ అఖిల హైద్రాబాద్ వ్యాయామ సమ్మేళనాన్ని నిర్వహించాలని శ్రీ హనుమాన్ వ్యాయామ శాల నిర్ణయించినది

ద్వితీయ ప్రణాళిక అమలుకు కాంగ్రెసువాదుల బాధ్యత

గరుతరమైనదని శ్రీ నరోత్తమరెడ్డి

హైదరాబాద్ సెప్టెం 25

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను జయప్రదంగా అమలు జరపడంలో కాంగ్రెసువాదుల బాధ్యత గురుతరమయినదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ నరోత్తమరెడ్డి ఎం ఏ నేటి సాయంత్రం ఇసామియా బజారులోని బస్తీ కాంగ్రెసు కార్యాలయాన్ని ప్రారంభిస్తూ అన్నారు అన్నిస్థాయిల్లోని కాంగ్రెస్ వాదులూ సక్రమశీలురై పని చేయాలని ఆయనన్నారు కాంగ్రెసును సమర్థించడంలోనూ జాతీయ సేవలోనూ మిన్నగాఉన్న ఇసామియా బజార్ ప్రజలకు ఆయన జోహారులర్పించారు

ఇంతకుముందు బస్తీ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్య నారాయణ ప్రసంగిస్తూ ఈ కార్యాలయాన్ని నిర్వహించడంలో అయ్యే ఖర్చును భరించడానికి అంగీకరించిన శ్రీ హనుమదేవ నాయక్ ఎం ఎల్ ఏ ను అభినందించారు శ్రీ నాయక్ కూడ ప్రసంగించారు

హైద్రాబాదు రాక

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత నవరత్న కల్ప



కనిపెట్టినవారు హైదరాబాదు నందు ప్రతి నెల 27 వ తేదీన తాజ్‌మహల్ హోటల్ కింగ్ కోఠిలో ఫోన్ 5591 న ప్రదర్శించవచ్చును సంప్రదించు వేళలు ఉ॥ 9 0 గం॥ నుండి 12 30 వరకు & సా॥ 4 0 గం॥ నుండి 7 30 గం వరకు వారిని కలిసి సలహా పొందవచ్చును కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు

నవరత్న కల్ప వాడండి

రవలు రత్నములు ముత్యములు పగడము పచ్చ గోమేధిక ము నీలము నీలమణి వగైరా నవరత్నములతో తయారుచేయబడినది

అన్ని విధములైన దీర్ఘవ్యాధులకు అమోఘమైన మందు సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే దివ్యౌషధము అన్ని క్యాంపుల అడ్రసులకు ఉచిత లిటరేచరుకు వ్రాయండి

Navara naKalpa
Pharmacy
Jalandhar City (India)



[illegible]లో పెద్ద ఎత్తున తయారు చేయనున్న మెట్రిక్ తూనికలను యిందు చూడవచ్చు పైన 100 గ్రాములు [illegible] 50 కిలో గ్రాములవరకూగల తూనికలు క్రింద 1 కిలో గ్రామ్ బరువు గలవు అందు ఎడమనుండి కుడికి [illegible]యన్ వెయిట్ కమర్షియల్ [illegible] వెయిట్ కమర్షియల్ బరన్ వెయిట్ ఉన్నవి

తెలంగాణ వెనుకబడిన ప్రాంతమనడం పొరబాటు

భూసంస్కరణలు, జాతీయీకరణ మున్నగు ముఖ్యసమస్యలలో అది దేశానికి మార్గదర్శకత్వం వహించినదని శ్రీ సంజీవరెడ్డి

ప్రాంతీయ భావాలను విడనాడాలని విజ్ఞప్తి

నిజామాబాద్ సెప్టెం 25

తెలంగాణను వెనుకబడిన ప్రాంతమని వర్ణించడం పొరబాటని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేటిసాయంత్రం యిక్కడ ఉద్ఘాటించారు నిజానికి భూ సంస్కరణలు జాతీయీకరణ మున్నగు ముఖ్యసమస్యలపై దేశంలోని మిగిలిన ప్రాంతాలకు తెలంగాణ మార్గదర్శకంగ ఉంది ప్రత్యేకతా భావాలు ఆంధ్ర-తెలంగాణ అనే విచక్షణను పూర్తిగా విడనాడి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఏకీకృత అభివృద్ధికి కృషి చేయవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు

టౌన్‌హాలులో తనకు జరిగిన పౌర సన్మానానికి సమాధానం చెబుతున్న ముఖ్యమంత్రి ఆంధ్ర తెలంగాణ మునిసిపల్ చట్టాలలోని మంచి అంశాలను చేర్చి మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌కు ఒక విస్తృతమయిన శాసనాన్ని రూపొందించడం జరుగుతుందనీ అప్పుడే జిల్లాబోర్డులు స్థానిక సంస్థలకు ఎన్నికలుజరుగుతాయనీఅన్నారు

సుమారు ఐదువేల మంది ప్రజలు ఈ పౌర సన్మానసభకు హాజరయినారు తన నిజామాబాద్ జిల్లా పర్యటనలో ప్రజలు ఆయనకు అఖండ స్వాగతం యిచ్చారు నిజామాబాద్ జిల్లా ఆంధ్రలోనిగుంటూరు కృష్ణా జిల్లాలంతగా అభివృద్ధి చెందిన దని ముఖ్యమంత్రి అన్నారు నిజామాబాద్ జిల్లాను పారిశ్రామికంగానూ యితర రంగాలలోనూ మరింత అభివృద్ధి చేయడానికి ఎన్నో అవకాశాలున్నవి నిజామాబాద్‌లో గుప్తంగా ఉన్న శక్తుల్ని నిర్మాణ కార్యకలాపాలలో వినియోగించుకోవాలి

గ్రామాల అభివృద్ధి ముఖ్యం

ప్రజలకు పౌర సౌకర్యాల్ని హెచ్చించడానికి మునిసిపాలిటీకు 10 లక్షల ఋణం యివ్వాలని సన్మాన పత్రంలో కోరడాన్ని ప్రస్తావించి ప్రజలలో అధిక సంఖ్యాకులుగా నున్న గ్రామ ప్రజల అవసరాల్ని కూడ అదుకోవలసి ఉందన్నారు. గతంలో వారిని నిర్లక్ష్యం చేయడం జరిగినందున యిప్పుడు వారికి ప్రాధాన్యతనివ్వాలన్నారు అయితే నిజామాబాద్‌లాటి పట్టణాల్ని నిర్లక్ష్యం చేయాలని తాను భావించడం లేదన్నారు ఋణం యివ్వాలనే అభ్యర్థనను స్థానిక స్వపరిపాలనా శాఖ పరిశీలిస్తుందనీ ఏదో కొంత సహాయం చేయబడుతుందనీ అన్నారు

ఇంతకు ముందు నిజామాబాద్‌లో పర్యటించే వీలుకలగలేదని ఆయన న్నారు జనరల్ ఎన్నికలలో కాసాన సభకు కాంగ్రెసు అభ్యర్థిని ఎన్నుకొన్నందుకాయన ప్రజల్ని అభినందించారు చెక్కర ఫ్యాక్టరీని సందర్శించి చెరకు ఉత్పత్తి దారులను కలుసుకోవడానికి తాను త్వరలో మళ్ళీ నిజామాబాద్ రాగలనన్నారు

పట్టణ మునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీ ఎ కిషన్ దాస్ ముఖ్యమంత్రిని పరిచయం చేశారు కౌన్సిలర్ శ్రీ నారాయణరావు స్వాగత పత్రాన్ని చదివారు నీటిసరఫరా మురికివాడల నిర్మూలన పనుల్ని నిజామాబాదులో రేవట్ట వలసి ఉందనీ మున్సిపాలిటీకి ప్రభుత్వం రు 10లక్షల అప్పు యివ్వాలనీ కోరబడింది

ఉదయం 8గంటలకు హైద్రాబాదు నుండి కారులో నిజాంసాగర్ వచ్చిన ముఖ్యమంత్రికి కలక్టర్ శ్రీ ఆర్ ఎస్ ప్రకాశరావు బాదర్ హుసేన్ ఎం ఎల్ ఏ స్వాగత మిచ్చారు ముఖ్యమంత్రి రిజర్వాయర్ ఎలక్ట్రిక్ పవర్ స్టేషన్‌లను సందర్శించారు తిరుమలాపూర్ మలేరియా కేంద్రాన్ని సందర్శించి కాన్సువాడ కమ్యూనిటీ సెంటర్ హాలుకు వెళ్ళారు ఆయన సాయింత్రం 4 గంటలకు నిజామాబాదు వచ్చారు దారిలో చాలచోట్ల గ్రామస్థులాయనకు పూలమాలలు వేశారు శ్రీరామనగర్‌లో స్థిరపడిన ఆంధ్రప్రాంతంవారు ఆయనకు అఖండ స్వాగత మిచ్చారు ముఖ్యమంత్రి పర్యటించిన ప్రాంతం తోరణాలతో అలంకరించ బడింది ముఖ్యమంత్రి గౌరవార్థం సర్వోదయ సంఘం విందు చేసింది

శ్రీపంత్, ధేబర్‌లు

కాంగ్రెసువాదుల సమావేశంలో 29 30 తేదీలలో ప్రసంగాలు

హైద్రాబాద్ సెప్టెం 25

కేంద్రహోంమంత్రిపండిట్ గోవింద వల్లభ్‌పంత్ సెప్టెంబర్ 29 వ తేదీ ఉదయం 11 గంటలకు గాంధీభవనం ఆడిటోరియంలో కాంగ్రెసు కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తారు

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీయు ఎన్ ధేబర్ సెప్టెంబర్ 30వ తేదీ సాయింత్రం 5గంటలకు అదేచోట కాంగ్రెసువాదుల సమావేశంలో ప్రసంగిస్తారు

కాంగ్రెసుఎం పి లు ఎం ఎల్ ఏలు పి సి సి సభ్యులు డి సి సి సి పట్టణ కాంగ్రెసు సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ఈ రెండు సమావేశాలలో పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ నరోత్తమరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు ఆంధ్ర ప్రదేశ్ ఎర్పడిన తరువాత శ్రీ పంత్ ధేబర్ గారలు రాష్ట్ర కాంగ్రెస్ వాదుల్ని ఉద్దేశించి ప్రసంగించడం యిదే ప్రథమం గాంధీ భవనంలోని ఎ సి సి కార్యాలయంనుండి పాస్‌లను పొందవచ్చు

నాడార్ ఆశాభావం

రేపే శ్రీ సంజీవరెడ్డితో హైద్రాబాదులో చర్చలు

మద్రాసు సెప్టెం 25

సెప్టెంబర్ 27 న హైద్రాబాద్‌లో తాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని కలుసుకొన్నప్పుడు ఆంధ్ర-మద్రాసు సరిహద్దు వివాదానికి సంతృప్తికరమయిన అంతిమ పరిష్కారాన్ని సాధించగలననే ఆశాభావాన్ని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ నేడిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ వెలిబుచ్చారు

సెప్టెంబర్ 28 వ తేదీన హైద్రాబాద్‌లో ప్రారంభంకానున్న దక్షిణ జోనల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనడానికి శ్రీ కామరాజ్‌నాడార్ 27 వ తేదీన విమానంలో హైద్రాబాదు చేరగలరు

శ్రీ పటాస్కర్ ఎఫార్ములా ప్రాతిపదికపై తాను శ్రీ సంజీవరెడ్డి సరిహద్దు సమ్యుక్త సంతృప్తికరమయిన పరిష్కారాన్ని సాధించగలమని శ్రీ కామరాజ్ ఆశాభావాన్ని వ్యక్త పరిచారు

వార్త అంటే ఏమిటి?

న్యూఢిల్లీ సెప్టెం 25

వార్తాపత్రికలు ప్రేరేపణను కల్గించే వార్తల్ని ప్రచురించగోరుతాయని ప్రధాని నెహ్రూ నేడు విమర్శించారు

ఒక కుటుంబం మామూలు శాంతియుత జీవనంతో అభివృద్ధిని సాధిస్తుంటే అది వార్త కాదు ఒక కూనీజరిగితే పత్రికలలో పెద్దహెడ్డింగులువస్తాయి అని నెహ్రూ అన్నారు

శాంతియుత జీవనం సహకారం వార్తలకు కావలసిన ప్రేరేపణను కలిగి ఉండవు అందువలన అంతర్జాతీయ వివాదాలపై అతిశయోక్తిగా వార్తలు వస్తాయి అనికూడా నెహ్రూ అన్నారు

హైద్రాబాద్ సెప్టెం 25

సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 1 వరకూ అఖిల హైద్రాబాద్ వ్యాయామ సమ్మేళనాన్ని నిర్వహించాలని శ్రీ హనుమాన్ వ్యాయామ శాల నిర్ణయించినది

ఉత్పత్తి-జోక్యంవల్లనే ధాన్యాల రేటు పెరిగాయి

హామీలా లాభమున్నా మిల్లర్లు ధాన్యం సప్లయి చేస్తారుగాని అధిక ధరలకుకొని నిర్ణీత ధరలకు అమ్మమంటే సాధ్యమా అని మిల్లర్ల ప్రశ్న

ఉత్పత్తిదార్లే మూడు లక్షల టన్నులు దాచుకొన్నారా?

(మా విలేఖరి)

హైద్రాబాదు సెప్టెం 25

కేంద్ర ప్రభుత్వం ధరలను నిర్ణయించడంలో మూడునెలల సరాసరికన్న తక్కువ ధరను నిర్ణయిస్తూ అన్యాయంచేసింది రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి ఆదుకోకపోవడం మరో రకపు అన్యాయం [illegible]ల్లర్లకు బ్యాంకు వరపతి సౌకర్యాలు తగ్గిస్తూ రైతులకు ఋణ సౌకర్యాలు అధికంచేయడంద్వారా కూడా ప్రభుత్వం ప్రస్తుత ధరల ఆధిక్యతకు పరోక్షంగా కారణమవుతున్నది నిజముగా రైస్ మిల్లర్లు ధాన్యాన్ని దాచడంలేదు, మిల్లర్లదగ్గర మహా ఉంటే లక్షటన్నుల స్టాకు ఉంటుంది కాని ఉత్పత్తిదార్ల దగ్గర మూడు లక్షల టన్నులవరకూ స్టాకు ఉన్నది నిర్ణీత ధరకు రైతులనుండి ధాన్యం లభించేట్లయితే ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మిల్లర్లు సప్లయి చేస్తారు అసలు ఋణసౌకర్యాల కల్పనలో కాలరత మ్యాలు చూపించడం వలన కేరళ నుండి ఎమాత్రం వ్యాపారంగిట్టని పరిస్థితి ఉన్నప్పటికీ దాన్ని ఆంధ్రాహారమండలంలో చేర్చడం వలన మిల్లర్లు దెబ్బతింటున్నారు కాని ఈవిషయాలు గమనించక మిల్లర్లు ధాన్యాన్ని దాస్తున్నారని ఆరోపించడం అక్రమం ధాన్యాన్ని మేము దాచడం లేదని మా స్టాకువివరాలన్నీ బహిరంగపరచడానికి సిద్ధంగా ఉన్నాం అని ఈవేళ మధ్యాహ్నం మైసూరుకెఫేలో ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధివర్గం ఒక పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలియబరిచింది

ఈ ప్రతినిధివరం 28వ తేదీన ఇక్కడికి వస్తున్న కేంద్రాహార మంత్రి శ్రీ ఎ సైన్‌ను కలిసి మెమోరాండం సమర్పించగలదు విలేఖరుల గోష్ఠిలో రైస్ మిల్లర్లఅసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె నాగభూషణం ఉపాధ్యక్షుడు శ్రీ ఏలేటి నారాయణమూర్తి శ్రీ కొర్రివిడిలింగరాజు పాల్గొన్నారు ప్రతినిధివర్గంలో పదిమంది సభ్యులు ఉన్నారు

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని ధాన్యం వ్యాపార కేంద్రాలు తాడేపల్లిగూడెం భీమవరం కాకినాడ నిడదవోలు విజయవాడ బందరు గుడివాడలు

అసలు ధాన్యంధరలు పెరగడానికి ప్రధానకారణం ధాన్య వ్యాపారంలో కేంద్రం జోక్యం కలుగజేసుకోడమేనని శ్రీ లింగరాజు వివరించారు ఫ్రబిల్‌లో కాశ్మీర్‌కు ధాన్యంసప్లయి చేయాలని కేంద్రంచెండర్లు కోరింది అప్పటిధర బస్తారు 32ఉండగా ప్రభుత్వమే తన అవసరాలనుబట్టి రు 36 కు చెండరు అంగీకరించింది దీని తో బెంగాల్ బొంబాయిలలోని వ్యాపారస్తులు ధరలు పెంచారు అప్పట్లో 20 వేల టన్నుల స్టాకుయీ ధరలో కాశ్మీర్‌కు సప్లయి చేయబడింది తర్వాత ఇంత ధరమీదనే రైతులకు ఋణ సౌకర్యాలు ప్రభుత్వం కల్పించడంతో ధరలుమరింత పెరుగుతాయన్న ఆశతో ఉత్పత్తిదారులు మిల్లర్లకు ధాన్యం ఇవ్వడం తగ్గించారు కాగా వ్యాపారం నిలుపుకోనేందుకు మిల్లర్లు అధిక ధరలకు కొని మిల్లులు నడుపవలసి వచ్చింది దరిమిలా 15—9—57 న ధరలు కంట్రోలు చేస్తూ ఉత్తర్వు వచ్చింది మిల్లర్లు కొన్నది అధిక ధరలో ప్రభుత్వం అమ్మమంటున్నది సరాసరి ధరకన్న తక్కువకు ఈ పద్ధతిలో రాష్ట్రంలోని దాదాపు 40 మిల్లులు పూర్తిగా దివాలాతీసే పరిస్థితి ఏర్పడుతున్నది అని రైస్ మిల్లర్ల ప్రతినిధి వర్గం తమ పరిస్థితిని నేటి పత్రికా గోష్ఠిలో వివరించింది

జోనల్ పద్ధతిలోని నష్టం

దక్షిణాహార మండలంలో కేరళను కూడా చేర్చడం ధాన్యాల ధరలు తగ్గకపోవడానికి కారణమని కేరళలో ధాన్య వ్యాపార పరిస్థితిని పరిశీలించి వచ్చిన అసోసియేషన్ ప్రతినిధివర్గ సభ్యుడు శ్రీ వి వి ఎస్ మూర్తి (ఉండి) తెలిపారు బర్మానుండి బియ్యం కొనుక్కోడానికి కేరళకు అనుమతి ఉంది అమెరికా బియ్యం చవుక ధరలకు ఇవ్వస్తున్నారు పైగా మద్రాసు రాష్ట్రం ఆంధ్రనుండి మంచి రకాలు సాధారణ ధరలలో కొని తంజావూరు మార్కెటు ద్వారా ఎక్కువ లాభాలకు కేరళకు అమ్ముతున్నది ఆంధ్రనుండికన్న తంజావూరు నుండి కనీసం బస్తాకు రెండు మూడు రూపాయల తేడాతో ధాన్యం లభిస్తున్నందున కేరళ వ్యాపారస్తులు ఆంధ్ర నుండి ధాన్యం కొనడానికి రావడం లేదు కాగా జోనల్ పద్ధతి కావాలని పోరాడి ఆంధ్రనుండి ధాన్యం తీసుకొని కేరళకు అమ్ముకుంటూ మధ్యలో మద్రాసు రాష్ట్రం లాభపడుతున్నది ఈ పరిస్థితిని కూడా గుర్తించాలి అని శ్రీ వి వి ఎస్ మూర్తి కోరారు అసలు 70 వేల టన్నుల ధాన్యం తంజావూరు మార్కెటునుండి కేరళకు సప్లయి అవుతున్నదని ఆయన తెలిపారు

[4వ పేజీ చూడుడు]

తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ వ్యవహారం

రిట్ వేయాలని కొన్ని వర్గాల సంకల్పం

శ్రీ ఎస్ కె వి కృష్ణావతారం తీవ్రవిమర్శ

తాడేపల్లిగూడెం సెప్టెం 25

వచ్చేఅక్టోబర్ 1నుండి తాడేపల్లిగూడెం మేజరు పంచాయితీని మునిసిపాలిటీ చేయడానికి సంకల్పించినందుకు ఎలూరులోని ప్రముఖ న్యాయవాది శ్రీ ఎస్ కె వి కృష్ణావతారం ఎం ఎల్ ఏ ప్రభుత్వాన్ని అభినందించారు అయితే కొందరు పంచాయతీ సభ్యులు మునిసిపాలిటీ కాకుండా నిలిపివేయాలని రిట్ ఎటిషన్ దాఖలు చేయగోరడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు

పశ్చిమ గోదావరిజిల్లాలోని ముఖ్య వ్యాపార కేంద్రమైన తాడేపల్లిగూడెమును మునిసిపాలిటీ చేయాలని అన్ని రాజకీయపార్టీలూ కోరుతున్నందున తమ రిట్ ప్రతిపాదనను పునఃపరిశీలించుకోవలసిందిగా పంచాయతీ బోర్డు సభ్యులు శ్రీ చల్లంచర్ల సత్యనారాయణ విజ్ఞప్తి చేస్తున్నారు శ్రీ చల్లంచర్ల గున్నేశ్వరరావు కోడె వెంకటరావు కెడె గంగారావు ప్రభృత పట్టణ ప్రముఖులు కూడ అట్టి విజ్ఞప్తినే చేస్తున్నారు

తాడేపల్లిగూడెంను మునిసిపాలిటీ చేయడం చాల అవసరమని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి న్యాయశాఖామంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డి నాయుడు స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు పేర్కొనడాన్ని ప్రస్తావిస్తూ రిట్ వేయాలనే ప్రతిపాదన అత్యంత అభ్యంతరకరమని జర్నలిస్టు శ్రీ వై సూర్యనారాయణమూర్తి పేర్కొంటున్నారు

తాడేపల్లిగూడెంతోబాటు ఎరాపురంకు కూడ మునిసిపాలిటీని ఎర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం పాఠకులకు విదితమే

జపాన్ ప్రజలకు తమ ప్రధానికంటె నెహ్రూ అంటే ఎక్కువమోజు

న్యూఢిల్లీ సెప్టెం 25

జపాను ప్రధానికంటె కూడ జపానులో భారత ప్రధానినెహ్రూకు ఎక్కువ పలుకుబడి ఉంది అని జపాను పార్లమెంటు సభ్యులు కొంత కాలముక్రితం జపాన ప్రధానితో ఇండియాలో పర్యటించినప్పుడు ఉభయ ప్రధానుల సమక్షంలో అన్న మాటను జపాను రాయబారి యో ఎ జావా నేడు వివరించారు

ఇండో— జపాన్ మైత్రీ సమితి నేటి సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో రాయబారి ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూకు జపానులో అపారమయిన పలుకుబడి ఉందన్నారు ఆయన వస్తున్నారంటే ప్రజలు లక్షలాదిగా వచ్చి చేరుతారని భావించే ఆయన పర్యటనకు ఎక్కువ ప్రచారం చేయవద్దని ప్రభుత్వానికి చెప్పానన్నారు

బ్యాంక్ వివాదం ప్రభుత్వంచే ట్రిబ్యునల్ తీర్పుకు నివేదన

సమ్మె కొనసాగింపుపై నిషేధం అయినా సమ్మె కొనసాగుతుందని కార్ ప్రకటన

న్యూఢిల్లీ సెప్టెం 25

కాంపన్సేటరీ అలవెన్సు కావాలనే కలకత్తా బ్యాంక్ ఉద్యోగుల అభ్యర్థనను భారత ప్రభుత్వం ట్రిబ్యునల్ తీర్పుకు నివేదించినది

పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద కలకత్తాలోని బ్యాంక్ సమ్మె కొనసాగింపును నిషేధిస్తూ కూడ భారతప్రభుత్వం ఉత్తర్వు చేసింది

సమ్మె కొనసాగుతుందట

పశ్చిమబెంగాల్ బ్యాంకు ఉద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ ప్రభాత్ కార్ ఎం ఎ నేటిరాత్రి ఒక ప్రకటనచేస్తూ సమ్మెను కొనసాగించడాన్ని నిషేధిస్తూ భారత ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసినా సమ్మె కొనసాగుతుందన్నారు

భారతప్రభుత్వం కలకత్తా బ్యాంకు ఉద్యోగులు బ్యాంకర్ల మధ్యగల వివాదాన్ని పరిష్కరించ వలసిందిగా కార్మిక అప్పిలేట్ ట్రిబ్యునల్ సభ్యుడు శ్రీ సలీం మర్చెంటుకు నివేదించినది. సమ్మెను నిషేధించడానికే ప్రభుత్వ ఉత్తర్వు ఉద్దేశించ బడిందిగాని వివాదం పరిష్కరించ బడదని శ్రీ ప్రభాత్ కార్ పేర్కొన్నారు బ్యాంకర్లనే ప్రభుత్వం సమర్థిస్తున్నదన్నారు

ప్రభుత్వ ప్రకటన

బ్యాంకు ఉద్యోగుల వివాదాన్ని పరిష్కరించే ఉద్దేశంతో గైకొనబడిన ఈ చర్యను ఆమోదించి ఉద్యోగులు సమ్మెను విరమించగలరనే ఆశాభావాన్ని ఒక ప్రభుత్వ ప్రకటన వెలిబుచ్చినది సమ్మెవలన వ్యాపారం నిలిచిపోయి ప్రజల ఆర్థిక జీవనంపై చాల ప్రభావంపడినదని ఆ ప్రకటన పేర్కొన్నది బ్యాంక్ ఉద్యోగులు కోరుతున్న అలవెన్సును యివ్వాలా కూడదా? యిస్తే ఎంత యివ్వాలి అనే అంశాన్ని ట్రిబ్యునల్ పరిశీలిస్తుంది

ఈ ఉత్తర్వునుబట్టి బ్యాంక్ ఉద్యోగుల అసలు సమస్య ప్రభుత్వానికిగాని బ్యాంకర్లకుగాని అర్థమైనట్లు లేదు తనను కేంద్ర మంత్రి శ్రీ సేన్ చరణలకు ఢిల్లీకి ఎలిచినా సరిగా సంప్రతింపులు జరపలేదనీ కార్ అన్నారు

డ్రాయింగ్ పరీక్షలు

హైద్రాబాద్ సెప్టెంబర్ 25

త్వరలో జరుగనున్న గ్రేడ్ లోయర్ గ్రేడ్ 2 హైయ్యర్ డ్రాయింగు పరీక్షలను ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యా శిక్షణ వ్యవహారాల లోరువారు నిర్వహిస్తారు ఈ పరీక్షలు ఇదివరకే సర్క్యులేట్ చేయబడిన సిలబస్ ప్రకారం 1957 సంవత్సరం డిసెంబరు 27 నుండి 31వ తేదీవరకు హనుమకొండ కరీంనగర్ నల్లగొండ మహబూబ్‌నగర్ నారాయణపేట, నిజామాబాద్ హైద్రాబాదు కేంద్రాలలో జరుగగలవు

పరీక్షకు హాజరగుటకు దరఖాస్తులు నిర్ణీత ఫారములో ది 5-11-57లోగా సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరుకు పంపవలెను ఆ తేదీ అనంతరం అందిన దరఖాస్తులు చలానాలు అంగీకరింపబడవు పరీక్షఫీజు చెల్లించు విధానం ఇతర వివరాలను గురించి తెలంగాణాలోని విద్యాసంస్థలకు ప్రత్యేకంగా తెలియ పరచబడుతున్నది

పరీక్షలోని గ్రూపులన్నిటికీ అభ్యర్థి ఒకే దఫా హాజరుకావాలి లోయర్ హయ్యర్ పరీక్షలు రెంటికీ ఒకేసారి హాజరుకారాదు ప్రభుత్వ విద్యాసంస్థలు ఆమోదిత విద్యా సంస్థలలోని విద్యార్థులు తమసంస్థల అధిపతులద్వారానూ ఉద్యోగంలో నున్నవారు తమ అధికార్లద్వారా నూ దరఖాస్తులు పంపుకోవాలి

నిర్ణీత దరఖాస్తు- ఫారములు మొత్తం పరీక్షకుగానీ ఆయా గ్రూపులకు గానీ నిర్ణీత రుసుం చెల్లించి సాంకేతికశాఖ డైరెక్టరు ద్వారా కార్యాలయమునుండి పోస్టు ద్వారా గానీ ప్రత్యక్షంగానీ పొందవచ్చును. ఫారములు పంపుమని పోస్టుద్వారా కోరువారు తిరుగుజవాబుకు సరిపడు స్టాంపులు పంపాలి దరఖాస్తు ఫారములవెల పోస్టుల ఆర్డర్లు స్టాంపులరూపంలో స్వీకరింపబడదు

పాల సరఫరా సొసైటీ

మాధవనగరం సెప్టెంబర్ 25

ప్రస్తుత నిజామాబాదుజిల్లా కలెక్టరు శ్రీ ప్రకాశరావుగారు నిజామాబాదుకు సరియైనపాలు సప్లయిచేయించేందుకు పూనుకున్నారు వారు ఇక్కడికి వచ్చినది మొదలు సహకార పాల సంఘాలను ఎర్పాటు చేయుటకుపూనుకున్నారు వారే స్వయముగాడిప్యూటీ కలెక్టరు జిల్లా ప్లానింగు ఆఫీసరుజిల్లాకు డెవలప్ మెంటుఆఫీసరుగార్లతోమాధవనగరంవచ్చి అందరినీ సొసైటీగా ఏర్పడుమనీ ప్రభుత్వం గేదెలనుకొనడానికి అప్పులిస్తుందనీ చెప్పారు

ఇద్దరు కోఆపరేటివ్ ఇనస్పెక్టర్లను గ్రామానికిపంప గ్రామస్థులను ఒప్పించారు ఒక వారం రోజులలో సొసైటీ ఏర్పాటు గావించబడి రిజిష్టరుకు దరఖాస్తు చేయబడింది శ్రీబాల సుబ్బారావు డి సుబ్బారావులుఅధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకోబడ్డారు

పదరు సొసైటీ త్వరలో పనిప్రారంభించబోతోంది

రికార్డుల కార్యాలయం
డైరెక్టరు జనరల్
హైద్రాబాద్ సెప్టెం 25

ది 4-2-57 గల విద్యాశాఖ జి ఓ నెం 222 రు ప్రకారం కర్నూలులోని రికార్డుల క్యూరేటర్ హైద్రాబాదులోని సెంట్రల్ రికార్డుల డైరెక్టరు కార్యాలయములు ది 1 5 57 నుండి ఒకే కార్యాలయంగా పనిచేస్తున్నవి దీని అధిపతిగా సెంట్రల్ రికార్డుల డైరెక్టరు వ్యవహరిస్తున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రికార్డులకార్యాలయముతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపగోరువారు జాయింటు డైరెక్టర్ అనికాక డైరెక్టరు సెంట్రల్ రికార్డుల (కేంద్ర అభిలేఖ) కార్యాలయం హైద్రాబాద్ దక్కన్ అనేచిరునామాకు వ్రాయాలి

హబ్ పబ్

ఎల్లల పర్వరోగ నివారిణి సీసా 0-6-0 వాడు పద్ధతి సీసాతో పంపబడును

అన్ని మందుల షాపులలోను దొరుకును

దేశీ దవాఖాన
ఫోన్ 4984
మోజంజాహీ మార్కెట్
హైద్రాబాద్-1

మదనదర్‌బార్ అగర్‌బత్తి

బెస్ట్ అనుకరణలు బత్తీలకంటే శ్రేష్ఠమైనది

హేవళంబి సం॥ ఆశ్వయుజ॥ తదియ వ 9-6 స్వాతి రా॥ 10-13 ఉ॥ శే వ 6-13 వరకు పునః రా వ 3-32 మొ 5 3 వరకు తిథి (3+4) ద్వయం హస్త శ్రేష్ఠ రా 8-59 (శాలివాహనశకము 4 7 1879) 1957 సెప్టెంబరు 26 గురువారము

కేరళ అవసరం

కేరళకు అవసరమైనది పర్యటనకు అవిరోధమైన కార్యం దానివలన అంతా యేకం కావలెను సర్వోదయమే అట్టి కార్యక్రమం

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం 3280

1957 సెప్టెంబరు 26
గురువారము

పాకిస్తాన్ రాజకీయాలు

పాకిస్తాన్ జాతీయ అంతర్జాతీయ రాజకీయ విధానాలను పరిశీలించినప్పుడు అందులో స్థిరత్వముకాని అభ్యుదయకరమైన ఆశయాలుకాని లేవని స్పష్టమగుచున్నది అవకాశవాద రాజకీయాలు పదవీవ్యామోహము పాకిస్తాన్ అంతరంగిక రాజకీయాల ప్రత్యేక స్వరూపముగా నున్నవి పాకిస్తాన్ విదేశాంగ విధానములో కనుపించు ప్రధాన అంశము భారతదేశ వ్యతిరేకత భారతవిద్వేషము ప్రధాన ఆశయముగా పాకిస్తాన్ అంతర్జాతీయ రాజకీయరంగమున వ్యవహరించుచున్నది పాకిస్తాన్ అభిలషించునది స్వదేశ అభ్యుదయముకాదు ఎ విధముగనైనను భారతదేశమునకు హాని కలిగించుటయే పాకిస్తాన్ ప్రధాన లక్ష్యమైయున్నదని గడచిన పది సంవత్సరాల అనుభవము ఋజువు చేయుచున్నది

పాకిస్తాన్ రాజకీయాలలో అంతరంగికముగా స్థిరత్వము లేదు పాకిస్తాన్ అవతరణ జరిగి యిప్పటికి పదిసంవత్సరాలు గడచిపోయినప్పటికిని ఒక పర్యాయము గూడ యెన్నికలు జరుగలేదు పశ్చిమపాకిస్తాన్ తిరిగి విభజన కావలెనని నిర్ణయించబడి పాకిస్తాన్ రాజకీయాలలో ఒక క్లిష్టపరిస్థితిని తెచ్చిపెట్టినది గత దశాబ్దములో మంత్రివర్గాలను తొలగించుట గవర్నర్లను తొలగించుట పాకిస్తాన్ పరిపాలనా రంగమున బహుపర్యాయములు జరిగిన సంఘటనలు పాకిస్తాన్‌లో సువ్యవస్థితమైన రాజకీయపక్షము లేదు ఒక పక్షమునుండి మరొక పక్షమునకుమారుట పాకిస్తాన్‌లో చాల సామాన్యమైనపనిగా కనుపించుచున్నది అవకాశవాదులైన రాజకీయ నాయకులు గ్రూపులను పార్టీలను మార్చి అధికార సంపాదనకై చేయు ప్రయత్నాలు పాకిస్తాన్ రాజకీయాల ప్రత్యేకతగా నున్నవి ఈ రాజకీయ నాయకులు పాకిస్తాన్ ప్రజల దృష్టని స్థానిక రాజకీయాలనుండి మరలించుటకు కాశ్మీరు సమస్యను ఒక పాచికగా ఉపయోగించుచున్నారు అంతరంగిక రాజకీయాలలో క్లిష్ట సమస్యలు ఉద్భవించునప్పుడు కాశ్మీరు పేరుతో పాకిస్తాన్ ప్రజాసామాన్యమునందు ఉద్రేకాలను రెచ్చగొట్టుట గడచిన పది సంవత్సరాలలో సాధారణముగా జరుగుచున్న సంఘటన అధికారములో ప్రధాన మంత్రులు ముఖ్యమంత్రులు యెందరు మారినను పార్టీలు యెన్నిమారులు మారినను భారత విద్వేషము మాత్రము పాకిస్తాన్ నాయకులలో తగ్గుట లేదని చెప్పనచో దానిని వారు రాజకీయమైన ఒక యెత్తుగడగా వినియోగించుకొనుచున్నారని స్పష్టమగుచున్నది

తమ చిక్కులు అన్నింటితోను తమ సమస్యలు అన్నింటితోను కాశ్మీరు సమస్యను ముడిపెట్టి భారతదేశమునకు వ్యతిరేకముగా విషము వెళ్లగ్రక్కి విద్వేషప్రచారము చేయుటకు దానిని వినియోగించుకొను మనస్తత్వము పాకిస్తాన్ రాజకీయ నాయకుల ప్రసంగాలలో కనుపించుచున్నది ఇందుకు నిదర్శనాలను ఎన్నింటినైనను చూపించవచ్చును ఈ వారము పాకిస్తాన్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఫిరోజ్ ఖాన్ నూన్ న్యూయార్కులో చేసిన ప్రసంగము యిటువంటి అనేక నిదర్శనాలలో ఒక్కటి కాశ్మీరుకు విదేశసైన్యాలను ఐక్యరాజ్య సమితి పంపుట సరిగాదని భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ చేసిన ఉద్ఘాటనను పురస్కరించుకొని మిస్టర్ ఫిరోజ్ ఖాన్ నూన్ తన ప్రసంగములో పాకిస్తాన్ నాయకుల సహజ వక్రధోరణికి అనుగుణముగా భారతదేశ అభివృద్ధిప్రణాళికలకొరకు విదేశాలు చేయు సహాయమును కాశ్మీరు సమస్యతో ముడిపెట్టి భారతదేశానికి ఆర్థికసహాయముచేయు దేశాలను పాకిస్తానుయెడల స్నేహ వ్యతిరేకమైన చర్య గావించు దేశాలుగా పరిగణించగలమని చెప్పుట పాకిస్తాన్ నాయకుల సంకుచిత బుద్ధికి ద్వేష స్వభావమునకు ఈర్ష్యకు మంచి తార్కాణము భారతదేశానికి అపకారము చేయుటయే పాకిస్తాన్ ప్రధాన లక్ష్యము భారతదేశము యెంత ఉదారముగా వ్యవహరించినను యీ లక్ష్యములో మార్పువచ్చు అవకాశములేదు ఈ యథార్థమును గ్రహించి భారతదేశము తన విధానమును దిద్దుకొనుట అవసరము

హోసూరు పూర్తిగా తెలుగు తాలూకా

స్వార్థశక్తులు కల్పించిన క్లిష్టతతప్ప అసలు సమస్య క్లిష్టమైనదికాదని ఒక స్పష్టీకరణ!!!

హైద్రాబాద్ సెప్టెం 25

హోసూరు సమస్యను పరిష్కరించడానికి నిర్దేశక పరిశీలన అత్యవసరమని సేలంజిల్లా ఆంధ్ర పరిహద్దుకమిటీ కార్యదర్శి శ్రీ కె- ఎస్ కోదండ రామయ్య నేడోక పత్రికా ప్రకటన కావిస్తూ సమస్యలో క్లిష్టత లేకపోయినా మామూలు అలవాటు ప్రకారం స్వార్థశక్తులు క్లిష్టతను కల్పించాయన్నారు

హోసూరుపూర్తి తెలుగుతాలూకా అంతేకాదు తమిళ ప్రాంతానికి దూరంగా ఒక మూలగాఉంది తమిళ ప్రాంతంలో ఒక లంకలాగా లేదు కూడా భాషలోను సంస్కృతిలోను జిల్లాఅంతటికన్న విశిష్టమైనతాలూకా హోసూరు తూర్పున వేపనపల్లి ఎస్టేటు ఘర్షాద్వారా ఆంధ్ర ప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాతోను ఉత్తరానకోలార్‌తోనుకలిసి ఉండి తెలుగు ప్రాంతాల వరుసలోనిదే గాని విడదీయబడినదికాదు హోసూరు కోలార్ చిత్తూర్లు అన్నీ కలిసి ఒక తెలుగు సమైక్య ప్రాంతంగా ఉన్నాయి ఇవన్నీ గమనించినప్పుడు హోసూరు ఆంధ్రరాష్ట్రానికి చేర్చబడాలన్న విషయం సుస్పష్టమౌతుంది అని శ్రీ కోదండరామయ్య తన ప్రకటనలో పేర్కొన్నారు

హోసూరు వేపనపల్లి ఘర్షాల ప్రజలు ఆంధ్ర ప్రజలతో చేరాలని 1937 మంది కోరుతున్నారంటూ అయన యీ విషయాల్లో ప్రభావంగా గమనించవలసినది ప్రజాభిప్రాయమే నన్నారు తమిళులకోర్కెలు యీ పాటివి వాటికి భాషా ప్రాతిపదికపై గాని ప్రజాభిమత పూర్వకంగా గాని బలంలేదు శ్రీ పటాస్కర్ ఆంధ్ర ప్రాంతానికి కలుపాలని సిఫారసుచేసిన మూడు గ్రామాల విషయం యీ సంగతిని మరింత వెల్లడించగలదని శ్రీ కోదండ రామయ్య అన్నారు ఆంధ్రుల విషయం వచ్చినప్పుడు ముందుగా అంగీకరించిన సిద్ధాంతాల మీద ఆధారపడి నడవడానికి కూడా మద్రాసు మంత్రులు ఒప్పుకోకపోతున్నందుకాయన ఆశ్చర్యం వెల్లడించారు 1955 నవంబరు 21న మద్రాసు శాసనసభలో ఎస్ ఆర్ నివేదికమీద మద్రాసు ఆర్థికమంత్రి మాట్లాడుతూ భాషావాద మైనార్టీఅంటూ పర్వడం అదొకసమస్య కావడకూడదన్నారు కాని హోసూరు విషయంలో ఆ అభిప్రాయానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు అని శ్రీ కోదండ రామయ్య ప్రస్తావించారు

ముక్కోటి ఆంధ్రులు హోసూరు తాలూకా ఆంధ్రప్రదేశ్ అంతర్భాగం కావడం వాంఛిస్తున్నారు అది ఈ దేశగలదని ఆశిస్తున్నానని ఆయన ప్రకటించారు (ఎ-ఎస్ ఎస్)

పూనాకు రాష్ట్రపతి రాక

అయిదు రోజుల మకాం

పూనా సెప్టెంబర్ 24

బెంగ్లూర్ నుండి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అయిదురోజుల మకాంకై ఇక్కడికి వచ్చారు రైల్వే స్టేషన్‌లో బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ్ లెఫ్టినెంట్ జనరల్ థాపర్ మేజర్ జనరల్ హాబీబుల్లా పూనా ప్రముఖ పౌరులు రాష్ట్రపతికి స్వాగతం ఇచ్చారు

హోసూర్-వేపనపల్లి ప్రాంతాలు

పటాస్కర్ నివేదికలో జరిగిన అన్యాయాన్నిగూర్చి వివరణ

హైద్రాబాద్ సెప్టెంబర్ 25

ఆంధ్ర మద్రాస్‌ల సరిహద్దుల నిర్ణయంలో పటాస్కర్ హోసూర్ వేపనపల్లిలాంటి అత్యధికసంఖ్యలో తెలుగు ప్రజగల ప్రాంతాలకు చాలా అన్యాయం చేశారని సి ఎ సారథి అడ్వొకేట్ హోసూర్ తాలూకాలోని తెలుగుప్రజలగూర్చి కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో ప్రసంగిస్తూ మొన్న పేర్కొన్నారు

సేలం జిల్లా ఆంధ్ర సరిహద్దుకమిటీ కార్యదర్శి కె ఎస్ కోదండరామయ్య గారుగూడా ఈసమావేశంలో ప్రసంగించారు కాళోజి నారాయణరావుగారు ఈ ఇద్దరు ఉపన్యాసకులను సభికులకు పరిచయం చేశారు

శ్రీ సారథి హోసూర్-వేపనపల్లి ఘర్షాల భౌగోళిక పరిస్థితిని అక్కడ తెలుగుప్రజలకుగల ప్రాబల్యాన్ని తెలిపారు ఒకప్పుడు ఇవి రాయలసీమ జిల్లాలోని ప్రాంతాలని ఇప్పుడుగూడా అందు తెలుగు ప్రధాన భాష అని వివరించారు పటాస్కర్ ఇవి తెలుగు జిల్లాలకు కలసి ఉన్నా ఇక్కడి జనాలాలో తెలుగువారు హెచ్చుగా ఉన్నా ఈ అంశాలను పాటించకుండా తీర్పు ఇచ్చారని అన్నారు

శ్రీ కోదండ రామయ్యగారు హోసూర్ ఆంధ్రల మధ్యగల సాంస్కృతిక భాషా చారిత్రక సంబంధాల వివరించారు అక్కడి తెలుగు విద్యార్థులు కళాశాల మరియు సాంకేతిక విద్యకై పడే ఇబ్బందులు తెలుగువారు ఉద్యోగాలు సంపాదించుకోవడంలో ఎదుర్కొనవలసిన కష్టాలను తెలిపారు

హనుమకొండలోని బహుళార్థ సాధకోన్నత పాఠశాల

హనుమకొండ సెప్టెం 25

ఆంధ్ర ప్రదేశ్‌లో అనేకచోట్ల ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వముఖారు మల్టి పర్‌పజ్ కోర్సును ప్రవేశపెట్టినారు విద్యా విధానములో కొన్ని మార్పులను సూచించినారు అట్టి మల్టి పర్‌పజ్ కోర్సులో 8 వ తరగతినుండి విద్యార్థులకు ఐచ్ఛికములు సరికొత్త విధానములో ప్రవేశపెట్టినారు వానిలో టెక్నికల్ గ్రూపు ఒకటి చాలమంది విద్యార్థులు ఇట్టి టెక్నికల్ గ్రూపును ఐచ్ఛికముగా తీసుకొనినారు కారణమేమనగా పెద్ద చదువులేమి పాగకపోయినా - పెద్ద ఉద్యోగములేమి లభ్య పడకపోయినా భవిష్యత్తు జీవనానికి సహకారిగా ఉంటుందని ఆశించినారు గత రెండు సంవత్సరాలుగా ఇట్టి ఐచ్ఛికములో ఎంత మాత్రము బోధన జరగడము లేదు కేవలం మూడు విషయాల మాత్రం తెలుగు హిందీ ఇంగ్లీషు బోధించెడివారు రుసుము మాత్రం ప్రతివిద్యార్థి నుండి 8-12-0 వసూలుచేస్తూ ఉండెడివారు ఐచ్ఛికము జరుగకపోయినా- అనేక ఇబ్బందులుపడ్డారుకూడా విద్యార్థులు రుసుముమాత్రం క్రమంగా చెల్లించుచున్నారు

ఇక మిగిలిన ఎం పి సి బి సి గ్రూపులు ఐచ్ఛికముగా గైకొనిన విద్యార్థులకు సైన్సులో ఇంతవరకు అవసర ప్రయోగాలు చూపించకపోవుట- అందుకు సరియైన ప్రయోగ సామానులు పాఠశాలకు పంపకపోవుట శోచనీయము

ఇట్లుండ పాఠశాలలో ఉపాధ్యాయులకొరత ఏర్పడినది ఇక్కడ ఇదివరలో ఉన్న ఉపాధ్యాయులను కొంత మందిని ట్రైనింగ్‌కు పంపినారు వారి స్థానాల్లో ఇంతవరకు వేరే ఉపాధ్యాయులను యేర్పాటు చేయక పోవుట మూలంగా అనేక కొరతలు జరుగుచున్నవి

ప్రధానోపాధ్యాయులు ఈ విషయమై డిపార్టు మెంటుకు ఇదివరకు అనేకమార్లు వ్రాసినారు కాని ప్రత్యుత్తరం మాత్రం శూన్యం

ముఖ్యంగా బహుళార్థ సాధకోన్నత పాఠశాలల్లో టెక్నికల్ గ్రూపును ఎత్తివేసినారు

అందుకు బదులుగా వేరేవిషయాలు ఎం ఎస్ బి పి సి యిచ్చినారు అయితే రెండు సంవత్సరములనుండి ఏమి జరుగని ఐచ్ఛికములు యిప్పుడు ఏలా పోషించుకోగలరు ఇదివిద్యార్థిలోకానికి తీరని అన్యాయం దాని చాలని ఉపాధ్యాయులతో- సరిగా విద్య అరుగక కష్టపడుతున్నాము

(ఒ వి)

యూత్ కాంగ్రెస్ 2వ కన్వెన్షన్

లక్నోలో అక్టోబరు 19 నుండి 23 వరకు

కొత్తఢిల్లీ సెప్టెం 25

యూత్ కాంగ్రెస్ రెండవ అఖిల భారత సభ లక్నోలో అక్టోబర్ 19 నుండి 23 వరకు జరుగుతుంది 20 వ తేదీన ప్రధానివెళ్ళి ఈకన్వెన్షన్‌కు ప్రారంభోత్సవం చేస్తారు దేశపు అన్ని భాగాలనుండి వెయ్యిమంది డెలిగేట్లు ఇందు పాల్గొంటారని ఆశించబడుచున్నది కాంగ్రెస్ అధ్యక్షులు ధేబర్ గూడా ఈ సమావేశాలలో పాల్గొంటారు రష్యా చైనా అమెరికా యుగోస్లావియా జపాన్ దేశాల నుండి పరిశీలనకు సుహృద్భావ ప్రతినిధులు ఈ సభలకు హాజరు కాగలరు

అస్వేష్ పెయింట్ కెమికల్ ఇండస్ట్రీస్ వారి షోరూం ప్రారంభోత్సవం

హైద్రాబాద్ సెప్టెం 25

అస్వేష్ పెయింట్ కెమికల్ ఇండస్ట్రీస్ (తెనాలి) వారి షోరూము యీ ఉదయం చిక్కడపల్లిలో(నం 1-8 51) ప్రారంభింపబడింది రంగులు వార్నిషులు ఫౌంటెన్ పెన్ ఇంకులు ప్రింటింగ్ ఇంకులు ఇంక్‌పాడ్ సిరా సబ్బులు మున్నగునవి కుటీర పరిశ్రమల ప్రాతిపదికపై ఉత్పత్తి చేయు అస్వేష్ ఇండస్ట్రీస్ శాఖలు హైద్రాబాద్‌లోని విద్యానగర్‌లోను విజయవాడలోను పని చేస్తున్నాయి ఈ ఉదయం షోరూం ప్రారంభోత్సవానికి శ్రీజయంతి లింగయ్య ప్రభృతి ప్రముఖులు అభిమానులు విచ్చేశారు.

(మా వి)

"ప్రిం నాయకుడు"

ఇండోర్ సెప్టెం 25

ఇండోర్‌కు చెందిన మాల్వామిల్ సెంటర్‌నుండివార్తాలోకి రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార సమితివారు నిర్వహించిన పరిచయ పరీక్షలో ప్రస్తుత భారత వాయకులలోమీకు ఇష్టతమదెవరు? అన్న ప్రశ్నకు దాదాపు అందరు అభ్యర్థులూ కూడా శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అని జవాబు వ్రాశారు

ఈ పరిచయ పరీక్షకు వచ్చిన వారంతా చాల మంది కార్మికులే

తాటిబెల్లం పరిశ్రమ

ఘనాపూర్ కల్లుగీత పారిశ్రామికుల సహకారం

వరంగల్, సెప్టెం 25

నర్సంపేట కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతంలోగల మురుగు పై అభివృద్ధి ప్రాజెక్టుకు చెందిన ఘనాపూర్ తాటి గ్రామ పరిశ్రమలబోర్డుకు అనుబంధించిన తాటిబెల్లపు పరిశ్రమ అసిస్టెంట్ అందుకు సంబంధించిన అధికారులతో వెళ్ళి ప్రాయోగిక ప్రదర్శన జరిపినప్పుడు కల్లుగీత పనివారు తాటిబెల్లం పరిశ్రమను అభివృద్ధి చేయడానికి గ్రామ పేరాకలిస్తామని హామీనం చేశారు పరిశ్రమకల్లునుండి బెల్లం పంచదార పటికబెల్లం వగైరా ఎలా తయారు చేయవచ్చునో యీ కల్లుగీత పారిశ్రామికులు కంటి ఉత్సాహం పొందారు. బెల్లం 45 వెచ్చించికొని ఫలితాలు వ్యక్తులకు ఆరోగ్య కారకమయ్యే కల్లును తయారుచేసే బదులు బెల్లాను ఉచితంగా పొంది సంఘానికి వ్యక్తులకు ఉపయోగ కారకములయ్యే రుచ్య వస్తువులను తయారు చేయవచ్చునని వారికి వివరించబడింది.

అయితే ఆయవ్యయాలను గురించి కొంత చర్చ జరిగింది దాదాపై ఒక తాటిబెల్లం పరిశ్రమ యూనిట్‌ను నిర్వహించి ప్రయోగ ప్రాతిపదికన పరీక్షించేట్లు అందుకు కల్లుగీత పారిశ్రామికులు సహకరించేట్లు నిర్ణయించింది (ఎ ఎస్)

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం

కేరళ సెప్టెం 25

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం ఈ నెల 30 తేదీ నుండి నవంబరు 5 వరకు ఆ రాష్ట్రంలో ఆరు చోట్ల ప్రజా సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ పనితీరు గురించి ప్రజలకు వివరించనుంది

కాశ్మీర్ సమస్యపై భద్రతా మండలిలో చర్చ

పాక్ ప్రతినిధి అభాండాలకు మీనన్ సమాధానం

న్యూయార్క్ సెప్టెంబర్ 25

భద్రతా మండలి గత రాత్రి కాశ్మీర్ సమస్యపై గున్నర్ జారింగ్ సమర్పించిన నివేదికపై చర్చను కొనసాగించినప్పుడు భారత పాకిస్తాన్ ప్రతినిధులనువారి అభిప్రాయాల వెల్లడింపవలసినదిగా మండలి అధ్యక్షులు భారత ప్రతినిధి కృష్ణమీనన్‌ను పాక్ ప్రతినిధి నూన్‌ను అహ్వానించారు

పాక్ ప్రతినిధి నూన్ ముందుగా మాట్లాడుతూ కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణి పై సంయుక్త రాజ్యసమితి పరిశీలకులు ఉంచవలసినదిగా కోరారు పాకిస్థాన్ తమ సైన్యాల యుద్ధవిరమణ శ్రేణి ప్రాంతంనుండి ఉపసంహరింపవలుస్తున్నదని అయితే వాని ప్రత్యామ్నాయంగా సమితి సైన్యాల ఉంచాలని సూచించారు వీరు కాశ్మీర్ విషయమై భారతదేశం తన అంతర్జాతీయ హామీల ఉల్లంఘించదలుస్తున్నదని పాకిస్థాన్ అమెరికానుండి సహాయాన్ని పొందటంవల్ల పరిస్థితి కొంత మెరుగైనదని భారతదేశంలోని 4 కోట్ల ముస్లింల వెళ్ళగొట్టుటానని బెదరిస్తున్నదని లేనిపోని ఆరోపణలు చేశారు ఇంకా ఇతను తమకు అమెరికా ఇస్తున్న సైనిక సహాయంవల్ల భారతదేశానికి ఎట్టి ఉపద్రవం లేదని అమెరికా ఈ సందర్భంలో భారతదేశానికి తగు హామీల ఇచ్చినదని అన్నారు

ఈతని తర్వాత భారత ప్రతినిధి కృష్ణమీనన్ మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై సోమవారం వరకు తమ ప్రభుత్వ అభిప్రాయాన్ని తెలుపలేనందులేదని నూన్ భారతదేశంపై చేసిన ఆరోపణలన్నీ శుద్ధ అబద్ధాలని చర్విత చర్వణాలని అన్నారు

భద్రతా మండలి ఈ వివాదంపై ఇంకా ఎట్టి నిర్ణయం చేసుకొనలేదు తిరిగి ఈ వివాదాన్ని ఇండియా పాకిస్థాన్‌లకు అనుకూలమైన తేదీన చర్చించడానికి అంగీకరించినది

శుభ్రపీడు చేనేత సహకార సంఘం

శుభ్రపీడు సెప్టెం 25

20-9-57 రోజు ఉదయము గం 9 లకు ఈ సంఘ సభ్యులు రమారమి 800 హాజరై ప్రభాత ఫేరితో ఊరేగింపు తీసిరి సహకార నినాదములు మరియు చేనేత వస్త్రములను వాడవలయునని ప్రబోధించిరి సంఘ ఉపాధ్యక్షులగు శ్రీ బొద్దు ఎచ్చయ్యగారితో సహకార ధ్వజారోహణము చేయబడినది తదనంతరము శ్రీ అన్నాపట్టుల రుద్రదేవ్ పండిత్‌గారి అధ్యక్షతన సమావేశము జరుపబడి శ్రీ జి దశరథము జోనల్ ఆర్గనైజర్ ఎమ్ జడ్ నివరంగల్ గారిచే మహాసభ ప్రారంభింపబడినది చేనేత పరిశ్రమాభివృద్ధికి రెండవ పంచవర్ష కాలములో ప్రభుత్వముయిచ్చు సహాయమును గూర్చి వీరు విపులముగా నుడివిరి మరియు శ్రీ రుద్రదేవ్‌గారు తమ అధ్యక్షోపన్యాసములో ముఖ్యముగా చేనేతపారిశ్రామికులు దేశమునకుఎంతటిసహాయకారులో సవివరముగా తెలిపిరి తదనంతరము కొందరు ప్రముఖులు ప్రసంగించినమీదట ఈ క్రింది వారలతో నూతన కార్యవర్గము ఎన్నుకోబడినది

కచ్చ వెంకట్రామయ్య అధ్యక్షులు గూడూరు వెంకటేశం ఉపాధ్యక్షులు రచ్చ హన్మంతు కార్యదర్శి రచ్చ వెంకటాద్రి కోశాధ్యక్షులు ఇంకొక పదుగురుసభ్యులుగాఎన్నుకోబడినారు

ప్రధానితో నాగనాయకుల సంప్రదింపులు

సంతృప్తికరంగా జరిగినవని ప్రకటన

ఎల్లాంగ్ సెప్టెం 25

అస్సాంలోని కొండప్రాంతాల ప్రజల నాయకులు నాగ సమస్యతో పాటు దేశంలోని ఇతర కొండప్రాంతాల సమస్యల పరిష్కారానికిగూడా పూనుకొనవలసినదిగా భారత ప్రధాని నెహ్రూకు విజ్ఞప్తి చేశారు

వీరు గతరాత్రి విడుదలచేసిన ప్రకటనలో తాము ప్రధాని నెహ్రూతో జరిపిన సంప్రదింపులు సంతృప్తికరంగా ఆశాజనకంగా నడచాయని ఆగస్టు ఆఖరువారంలో కోహిమాలో నాగా ప్రజల కన్వెన్షన్‌లో ఆమోదింపబడిన తీర్మానాల ఆధారంగానే ఈసమస్యను పరిష్కారం చేయడానికి భారత ప్రధాని అంగీకరించారని తెలిపారు

కందిమల్లాయపల్లి మరాధిపతి శ్రీ శ్రీనివాస స్వాములు

మహబూబ్‌నగర్ సెప్టెం 25

తేది 14-9-57 ఉదయము 8 గంలకు శ్రీ శ్రీనివాస స్వాములవారు ఇక్కడికి విచ్చేసిరి శ్రీ వారికి శ్రీ విశ్వబ్రాహ్మణసంఘమువారు బ్రహ్మాండమైన స్వాగతమిచ్చి శ్రీ స్వాములవారిని ఊరేగింపులో శ్రీ వడ్ల లక్ష్మయ్యగారి గృహమునందు విడిదిచేసి పూజ లొనరించిరి శ్రీవారిచే కాలజ్ఞాన భూత భవిష్యత్తు వర్తమానములగురించి రామమందిరమునందు 15 16 17 తేదీలందు చెప్పంపబడెను వేల సంఖ్యలో జనము అతి శ్రద్ధగా వీరి బోధల వినిరి శ్రీ స్వాములవారికి విశ్వబ్రాహ్మణ సంఘము వారిచే ధన రూపకముగా (116-0-0రూలు) సత్కరించబడినవి.

హేగ్ కోర్టు 'మామాట' గూడా వినడం న్యాయం

పోర్చుగల్ దురాక్రమణను ప్రతిఘటింప దాద్రా-నాగర్ హవేలీ ప్రజల దృఢ నిర్ణయం

వాపి సెప్టెంబర్ 25

తమ స్థావరాలకు దాద్రానాగర్ హవేలీలకు భారత భూభాగం గుండా తమసైన్యాలపోనివ్వాలని హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానంలో పోర్చుగీస్ ప్రభుత్వంచేసుకొన్న ఫిర్యాదుపై ఒకవైపు వాద ప్రతివాదాలు జరుగుచుండగా ఇక్కడ ఈ విముక్త లంకల ప్రజలు నాగర్ హవేలిరాజధానినిల్వాసాలో సమావేశమై హేగ్ కోర్టు ఒకవేళ పోర్చుగల్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చిన ఎడల తమ స్వాతంత్ర్య రక్షణకై స్వయంగా పోరాడుటకు లేక భారత ప్రభుత్వ సైనిక సహాయాన్ని అర్థించుటకు కృతనిశ్చయమైనారు

నాగర్ హవేలి రాజధాని అయిన నిల్వాసాకు ఈ లంకలకు చెందిన 72 గ్రామాలప్రజలు ఆదివాసులు రైతులు జమీందార్లు ఘర్షతరగతి వారు ఊరేగింపుగావచ్చి పోర్చుగీస్‌వారు తిరిగి వీటిని ఆక్రమించుకొనుటకుగాను జరుపుతున్న కుట్రల విమర్శించారు నివాదాలతో తమ అసంతృప్తిని చాటారు పోర్చుగల్ క్లెయిమ్‌ను తృణీకరింపవలసినదిగా హేగ్‌కోర్టును అభ్యర్థించారు ఊరేగింపుదారులు సమావేశరూపాన్ని దాల్చినతర్వాత నాగర్ హవేలి అడ్మిని స్ట్రేటర్ ఫర్‌టాడో అధ్యక్షత వహించారు అందు ఆమోదించబడిన తీర్మానములో హేగ్‌కోర్టు విముక్తం చెందిన ఈలంకల ప్రజల అభిప్రాయాన్ని గమనించకపోవడం విచిత్రమైన విషయమని నేటి పోర్చుగల్ ప్రభుత్వం ఎవిదముగా పోర్చుగీస్ కాన్‌స్టిట్యూషనల్ రిపబ్లిక్ ప్రభుత్వాన్ని కూలద్రోసి ఏర్పడిదో తాముఅదేవిధంగా పోర్చుగల్ పరిపాలనను అంతమొందించి స్వతంత్ర ప్రభుత్వాన్ని ఏర్పరచుకొన్నామని స్పష్టీకరించబడింది పోర్చుగల్ ప్రభుత్వం తన రెండు శతాబ్దాల పరిపాలనలో చేయలేని అభివృద్ధిని విముక్తమైన ఈలంకలు రెండేండ్లలో సాధించాయని గూడా ఇందు పేర్కొనబడినది పోర్చుగీస్‌వారు భారతదేశంలో కొంత భూభాగాన్ని ఆయించి తమ ప్రభుత్వాన్ని ఏర్పరచుకొన



స్వల్పాదాయ వర్గాల గృహనిర్మాణ పథకాలక్రింద బెంగుళూరులో వసంతనగర్ వద్ద నిర్మించబడుతున్న వసతివాడ స్వరూపం



ఎల్లల విహార కేంద్రం

ప్రభుత్వ గృహనిర్మాణ పథకాల పురోగతి

ఢిల్లీ కాన్పూరు బొంబాయి హైదరాబాదు మైసూరు మద్రాసులలో అమలు జరుగుతున్న పారిశ్రామిక గృహనిర్మాణ సహాయ పథకాలను స్వల్పాదాయ వర్గాల గృహ నిర్మాణ ప్రాజెక్టులు చాలా వరకూ పూర్తి అయ్యాయి

చక్కటి పెద్ద ఇళ్ళను నిర్మిస్తున్నారని బొంబాయిలోని ఘట్‌కోపర్‌లో ఒక కార్మికుడు చెప్పాడు కాన్పూరులోని హరిహరనాథశాస్త్రి నగర్‌లోని కార్మికులు కూడా యిదే అభిప్రాయాన్ని వెల్లడించారు అయితే ఈ ఇళ్ళు మధ్య తరగతి ప్రజలకోసం అని పొరపాటు పడకూడదు ఈ గృహాల నిర్మాణానికి పథకాలు తయారు చేయడంలోను నమూనాలు తయారు చేయడంలోను ప్రత్యేక శ్రద్ధ వహించబడింది

ఒంటిగడ్డి ఇళ్ళ నమూనాలుకూడా ఒక వసతి వాడకూ మరొక వసతి వాడకూ ఒక నగరానికి మరొక నగరానికి తేడాగా వున్నాయి ఎందువల్ల నంటే స్థానిక వాతావరణం స్థలాల ధర ప్రజల జీవిత అలవాట్లు స్థానికంగా లభ్యమయ్యే భవన నిర్మాణ పరికరాల దృష్ట్యా నమూనాలలో యీ తేడా రావలసి వచ్చింది

తొలి పంచవర్ష ప్రణాళికా రచయితలు గృహసమస్య యొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించారు భారత ప్రభుత్వం 1952లో వర్కర్స్ గృహనిర్మాణం పథకాల మంత్రిత్వశాఖలో ఒక భాగంగా గృహనిర్మాణానికి పంబంధించిన ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పింది ఈ విభాగంవారు తొలి పంచవర్ష ప్రణాళికా కాలంలో దేశం మొత్తానికి అనేక గృహ నిర్మాణ పథకాలను రూపొందించారు పారిశ్రామిక గృహ నిర్మాణ సహాయ పథకం స్వల్పాదాయ వర్గాల గృహ నిర్మాణ పథకం ముఖ్యంగా పేర్కొన దగ్గవి పారిశ్రామిక గృహ నిర్మాణ సహాయ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం గృహ నిర్మాణ వ్యయంలో నూటికి 25నుంచి 50 వంతుల వరకూ సబ్సిడీ రూపంలోను నూటికి 37 1/2 నుంచి 50 వంతుల వరకూ ఋణాల రూపంలోను రాష్ట్ర ప్రభుత్వాలకు యజమానులకు పారిశ్రామిక కార్మికుల సహకార సంఘాలకు యివ్వడానికి నిర్ణయించింది

తొలి పంచవర్ష ప్రణాళికా కాలంలో కేంద్ర ప్రభుత్వం 10 8కోట్ల రూపాయలు సబ్సిడీ క్రింద 11 8కోట్ల రూపాయలు ఋణాలక్రింద మంజూరు చేసింది ఈ మొత్తంతో పారిశ్రామిక కార్మికులకు 80 000గృహాలు నిర్మించ తలపెట్టబడింది

1955లో అమలులోకి వచ్చిన స్వల్పాదాయ వర్గాల గృహ నిర్మాణ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఋణాలనిచ్చింది ఆరు వేల రూపాయలకు మించని సాలు ఆదాయం గలవారికి స్థలంతో సహా గృహనిర్మాణానికయ్యే వ్యయంలో నూటికి 80 వంతులు ఎ సందర్భంలోనూ గృహానికి 8 000 రూపాయలకు మించకుండా పై ఋణాలకు లోబడి

రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేయాలి ఈ ఋణాలపై కేంద్ర ప్రభుత్వం వసూలుచేసే వడ్డీ నూటికి 4 1/2 రూపాయలు మాత్రమే ఋణం 30 సాలువరకు సమానాయితాలలో తీర్చాలి

తొలి పంచవర్ష ప్రణాళికాకాలంలో స్వల్పాదాయ వర్గాల గృహ నిర్మాణ పథకంక్రింద సుమారు 41 000గృహాల నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వాలు 16 8 కోట్ల రూపాయలు పంపిణీని మంజూరు చేశాయి

ఇంతకంటే పోత్సాహకరమైన సమగ్రమైన గృహ నిర్మాణ కార్యక్రమం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడింది

నగర ప్రాంతాలలో పారిశ్రామిక కార్మికులకు తోటి కార్మికులకు మునిసిపల్ కార్మికులకు మురికి పేటలోని వారికి స్వల్పాదాయ వర్గాల వారికి సుమారు 9 లక్షల గృహాలను నిర్మించడానికి ద్వితీయ ప్రణాళికలో 110కోట్ల రూపాయలు కేటాయించ బడ్డాయి

గృహ నిర్మాణ పథకాల యిబ్బందులు పెరుగ జొచ్చాయి త్వరితగతిని పెరుగుతున్న పట్టణాలలో గృహ నిర్మాణానికి యోగ్యమైన స్థలాలు కావల్సినంతగా దొరకడం లేదు స్థలాలను భారీ ఎత్తున సేకరించి రోడ్లు నీటి సప్లయి మురుగు పారుదల సౌకర్యాలు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శాఖలను నెలకొల్ప వలసివచ్చింది

ద్వితీయ ప్రణాళిక అమలు ప్రారంభం కావడంతోటే ఇటుకలు సున్నం సిమెంటు కలప ఉక్కు మొదలైన వాటికి గిరాకీ పెరిగినందున గృహ నిర్మాణ కలాపాలకు అడ్డంకి ఎర్పడింది 1955వ సంవత్సరంనుంచీ భవన నిర్మాణ పరికరాల ధరలు కట్టుదుకూలి క్రమంగా పెరగడంతో ధనం పరిమితులతో ఎక్కువ ఇళ్ళను నిర్మించడం సాధ్యంకాలేదు అందువల్ల ఇళ్ల అద్దెలు పెరుగ జొచ్చాయి స్వల్పాదాయ వర్గాలు భరించగల అద్దెలకు ఇండ్లను లభింప జేయడానికి ప్రభుత్వం ఈ పథకాల నిర్వహణకు పెద్ద మొత్తాలలో సబ్సిడీలు యివ్వవలసి వచ్చింది

ఈ పరిస్థితులలో గృహ నిర్మాణ పథకాలను అమలు జరపడానికి పరిపాలనా శాఖలు సాంకేతిక శాఖల తరపున అనేక సంస్థలను ఏర్పాటు చేయవలసి వచ్చింది ఇది ఎక్కువ వ్యవధి తీసుకునే మాట నిజమే ఇండ్ల స్థలాలను సేకరించి వాటిని అభివృద్ధిచేసి తగిన సౌకర్యాలను ఎర్పాటుచేసి వసతి వాడలను నిర్మించడానికి శాసన సభ్యులు పాలక సిబ్బంది వగర నిర్మాణ సిబ్బంది గృహశాస్త్రవేత్తలు సాంఘిక ఆర్థిక శాస్త్రవేత్తలు ప్రజారోగ్యశాఖ ఇంజనీర్లు సివిల్ ఇంజనీర్లు మొదలైనవారి సహకారాన్ని సమన్వయ పరచవలసి వచ్చింది

మీకు వ్యాపార సమస్యలు కలవా!
వ్యాపార జీవితమునకు ప్రథమావసరము
బ్యాంక్ అక్కౌంటును ఏర్పరచుకొనుట
మీ సమస్యలు ఏవిధముగా పరిష్కారము చేసుకొన వలసినది మా బ్యాంకు మేనేజరు నుండి మంచి సలహా పొందండి
సంప్రదించండి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్.
(పూర్వపు హైద్రాబాద్ స్టేట్ బ్యాంకు)
ప్రధాన కార్యాలయము హైద్రాబాదు (ద)

ఆంధ్రలో మూడు అగ్గిపెట్టెల ఫ్యాక్టరీల స్థాపన

1957-58 కాలంలో కొత్త పథకాలు

న్యూఢిల్లీ సెప్టెంబరు 24

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహాయంతో లఘు పరిశ్రమలు కుటీర పరిశ్రమలకుగాను దేశంలో వివిధ ప్రాంతాలలో పలు పారిశ్రామిక సహకార సంఘాలను నెలకొల్పారు

ఇంతవరకూ ఆరు పథకాలు మంజూరు చేశారు

ఇవి పంజాబ్‌లోనూ మద్రాసులోనూ స్టోరేజీ బ్యాటరీలు రబ్బరు వస్తువులు గడియలూ మర మేకులూ బోలు సామాన్లు శాఖాలు తయారు చేసే వారికని ఉద్దేశించారు వీటికి రు 3 లక్షల 30 వేల చొప్పున మంజూరు అయింది 1956-57 కాలంలో చేనేత సహకార సంఘాల స్థాపనకు పోలాపూర్ (బొంబాయి) మదురై అరువ్వుపుట్టయి కారూర్ (మద్రాసు) ఎహోర్ పారిఫ్ మధుబాని (బీహార్) త్రిపేంద్రం ఆ పథకాలకు 85 వేలకు పైగానూ రు 60 000 గ్రాంటు గానూ మంజూరయింది ఇవికాక మద్రాసులోని మనవాసికి రు 18 000 మైసూరు రాష్ట్రంలో ఉన్ని స్వెట్టర్ల తయ్యారీకి శిక్షణ ఉత్పత్తి కేంద్రం స్థాపనకు రు 56 000 మంజూరయింది ఇంతవరకూ పట్టు పరిశ్రమ విషయంలో పదహారు పారిశ్రామిక సహకార సంఘాలను నెలకొల్పారు రు. 13 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేశారు చేతి పనుల విషయంలో 69 పథకాలను ఆమోదించారు వీటికోసం రు 6 లక్షల 58 వేల గ్రాంట్లు రు 13 లక్షల 39 వేలు అప్పులుగాను కేటాయించారు

గత రెండు ఆర్థిక సంవత్సరాలలోనూ సహకార ప్రాతిపదికపై ఆరు అగ్గిపెట్టె ఫ్యాక్టరీలను 21 చిన్న అగ్గిపెట్టె ఫ్యాక్టరీలను స్థాపించడానికి పథకాలు మంజూరయ్యాయి ఈ ఆరు ఫ్యాక్టరీలు బొంబాయిలో పూనాలోనూ ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ ముషీరాబాద్ అసఫ్‌నగర్‌ల లోనూ ఉత్తర ప్రదేశ్‌లో వారణాసిలోనూ న్యూఢిల్లీలోనూ నెలకొల్పారు ముఖ్యంగా స్త్రీలకు అగ్గిపెట్టె పరిశ్రమలో శిక్షణ ఇవ్వడానికి హైదరాబాద్ న్యూఢిల్లీలలో శిక్షణ కేంద్రాలను స్థాపించారు. ఈ పథకాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వాలకు రు 10 లక్షల గ్రాంట్లు రు 12 లక్షల 76 వేల అప్పులు ఇచ్చారు.

—పూనాలో రేడియో ట్రాన్స్ ఫార్మర్ల తయ్యారీకి నెలకొల్పిన పారిశ్రామిక సహకార సంఘానికి రు 81 000 ఆర్థిక సహాయం వెళ్ళింది

ఇవికాక 1956-57 కాలంలో బ్రిష్టుల తయ్యారీ అస్సాం మధ్య ప్రదేశ్ మైసూర్లలోని లోహపు పరిశ్రమ కుర్చీల తయ్యారీ తోలు సరకుల తయ్యారీ మొదలగు లఘు పరిశ్రమలకు పారిశ్రామిక సహకార సంఘాలు స్థాపించారు

ఢిల్లీ వస్త్రాల పారిశ్రామిక సహకార సంఘానికి బొంబాయిలోని ప్రభుత్వ పారిశ్రామిక సహకార సంఘానికి కేరళలోని క్విలాండీ వృత్తి పనివారిసహకారసంఘానికి ఆంధ్రలో పది సహకార కార్య కేంద్రాల స్థాపనకు రు 6 లక్షల 70 వేలచొప్పున ఆర్థిక సహాయం ఇచ్చారు

కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ కార్మికుల సమ్మె నిర్ణయం

అక్టోబర్‌లోగా తమ డిమాండ్లు పూర్తి చేయబడనిచో

బోధన్ సెప్టెం 25

బోధన్‌లోని హైద్రాబాద్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ వర్కర్ల సమావేశం యూనియన్ అధ్యక్షులు మంజీత్‌సింగ్ అధ్యక్షతన జరిగినప్పుడు ప్లాంట్ సెక్షన్‌లో పనిచేసేవారి ఉద్యోగాల ధ్రువీకరణాలని ఫ్యాక్టరీచట్టాన్ని అనుసరించి సెలవులు ఉండాలని ఇంటి అద్దె అలవెన్సు ఇవ్వబడాలని కోరబడినది కార్మికుల ఈ డిమాండ్లు పూర్తి చేయబడనిచో అక్టోబర్ 10 నుండి సమ్మెను ప్రారంభించుటకు నిశ్చయింపబడినది ఈ నిర్ణయాన్ని అనుసరించి మేనేజిమెంట్‌కు సమ్మె నోటీసు ఇవ్వబడినది

యూనివర్సల్ టైల్ ఫ్యాక్టరీ వివాదం

హైద్రాబాద్ సెప్టెం 25

తూర్పు గోదావరిజిల్లా సామర్లకోటలోని యూనివర్సల్ టైల్ ఫ్యాక్టరీ యజమానులకూ కార్మికులకూ మధ్య కార్మికులు కోరిన కొన్ని కోర్కెల విషయంలో ఏర్పడిన పారిశ్రామిక వివాదం పరిష్కారం నిమిత్తం గుంటూరులోని కార్మిక న్యాయస్థానమునకు నివేదించబడింది

రేడియో

హైద్రాబాద్

411 0 మీటర్లు (780 కిలోసై)

26 సెప్టెంబరు గురువారం

ఉ 6-50 సుప్రభాత్ (భ) 7-00 తె-వా 7-15 వి ఎస్ లక్ష్మీనారాయణ్ 7 45 క వా 8 00 అం వా 8 15 హిం వా 8 30 మీరాపన్సే రాగ్ లలిత్ 8 45 మార్క్విస్ మాత్యూస్ గీత్ ఘజల్ 9 00 ప్రసార సమాప్తి

మ 12 30 ఖయాల్ (భ) 12 50 మ వా 1 00 మహిళా మండలి (మద్రాస్‌నుండి కిలే) 1 30 వాద్య సంగీతం (భ) 1 50 తె-వా 2 00 ప్రసార సమాప్తి

సా 5-30 ఇ ఎస్ ఎమ్ లక్ష్మి గీతావళి 5-45 హిందూస్థానీ సంగీత పాఠం 6-00 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామ సీమ విశేషాలేమిటి ? పాట జాతీయ విజ్ఞానకేంద్రాలు ప్రసంగము క్లారినెట్ వేణువాద్యములు ప్రశ్నోత్తరాలు వ్యవసాయ విషయములపై శ్రోతలతో ఉత్తరాలకు జవాబులు విధనంజయరావు 7-00 తె-వా 7-15 గ్రామసీమ గీతావళి రాష్ట్రపరిపాలనా విషయాలు 7-30 స్త్రీ సంక్షేమ కార్యక్రమాలు చర్చ 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-50 శ్రోతేఖాన్ కజ్లా 8-00 ఆంధ్రప్రదేశ్ జానపద గీతాలు (మద్రాస్‌నుండి కిలే) 8-15 రాగం తానం పల్లవి ఎస్ రాజం (మద్రాస్‌నుండి కిలే) 9 00 అం వా 9-15 ఉ-వా 9-30 గాయక సమ్మేళనము 10-00 మీరాపన్సే రాగ్ భూప్ 10-30 ప్రసార సమాప్తి

విజయవాడ

207 1 మీటర్లు (840 కిలోసై)

ఉ 6 30 సుభోదయం 6 35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని (ఎ భ) 7-00 తె-వా 7-15 వి ఎస్ లక్ష్మీనారాయణ్ (హైద్రాబాద్ నుండి కిలే) 7-45 సంగీత శిక్షణ 8 00 అం వా 8 15 హిం వా 8-30 ప్రసార సమాప్తి

మ 1-00 మహిళా మండలి (మద్రాస్ నుండి కిలే) 1-30 శాస్త్రీయ సంగీత్ (భ) 1 40 హిం-వా 1 50 తె-వా 2-00 వయొలిన్ లీలయ్య విద్వాంసుడు 2-30 ప్రసార సమాప్తి

సా 5-30 టి సాంబయ్య 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? కీర్తన జాతీయ విజ్ఞాన కేంద్రాలుప్రసంగము క్లారినెట్ వేణు వాద్యము (భ). ప్రశ్నోత్తరాలు 7-00 తె-వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము గీతావళి ఇవటూరి ఇందిర 7-30 రాష్ట్ర పరిపాలనా విషయాలు స్త్రీ సంక్షేమ కార్యక్రమాలు చర్చ (హైద్రాబాద్ నుండి కిలే) 7 45 ఎ బి ఆర్ వాద్య బృందము 8 00 ఆంధ్ర ప్రదేశ్ జానపద గీతాలు (మద్రాస్ నుండి కిలే) 8-15 రాగం తానం పల్లవి ఎస్ రాజం (మద్రాస్ నుండి కిలే) 9-00 అం వా 9-15 గీతావళి ఇవటూరి ఇందిర 9-30 అల్లం కోటీశ్వరరావు గోటు వాద్యం 10-00 శాస్త్రీయ సంగీత్ (భ) 10-30 ప్రసార సమాప్తి

యూనో ప్రధాన కార్యదర్శి ఎన్నిక

గురువారంనాడు రహస్య చర్చలు

ఐక్యరాజ్యసమితి సెప్టెం 25

ఐక్యరాజ్యసమితి భద్రతా సంఘం గురువారంనాడు ఒక రహస్య సమావేశాన్నిజరిపి ప్రధాన కార్యదర్శి ఎన్నికగురించి చర్చిస్తుంది

డాగ్ హామర్షెల్డు తిరిగి ఎన్నికయ్యే అవకాశాలే అధికంగా కనిపిస్తున్నాయని తెలుస్తున్నది

అద్దకం కలంకారీ జరీ పనులకు అభివృద్ధి స్కీములు

న్యూఢిల్లీ సెప్టెం 25

అద్దకం కలంకారీ ఎంబ్రాయిడరీ జరీ పనులు తివాచీల నేతకు సంబంధించిన అనేక అభివృద్ధి స్కీములకై భారత ప్రభుత్వం ఆలిండియా చేతి వృత్తుల బోర్డుల సిఫారసుల ననుసరించి మంజూరీ ఇచ్చింది వివిధ శాఖ్యాలకు యీ సందర్భంగా ఐదు లక్షల మేరకు ఋణాలు గ్రాంటులు ఎర్పాటులు చేయబడ్డాయి.

కర్నూలులోని ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్

హైద్రాబాద్ సెప్టెంబర్ 25

కర్నూలులోని ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ సూపరింటెండెంట్ అవినీతి ఆరోపణపై సస్పెండ్ చేయబడి ఉన్నదని కేసు అవినీతి నిరోధక శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ చే విచారణ చేయబడుచున్నది

సోషలిస్టుల సత్యాగ్రహ ప్రారంభం ఎప్పుడు-

ఐదువేల మంది సత్యాగ్రహులు

డిమాండ్లకు నాల్గు లక్షల సంతకాలు చేకూరినప్పుడు

హైద్రాబాద్ సెప్టెంబర్ 25

సోషలిస్టుపార్టీవారు ఆంధ్రప్రదేశ్‌లో తలపెడుతున్న సత్యాగ్రహోద్యమం ఐదువేల మంది సత్యాగ్రహులను సంబంధపరచుకున్న తరువాత మరు డిమాండ్ల ఛార్టరుమీద నాల్గు లక్షల సంతకాలను స్వీకరించిన తరువాతను ప్రారంభింపబడుతుందని ఆంధ్రప్రదేశ్ సోషలిస్టుపార్టీ కార్యవర్గం నిశ్చయించింది

సోషలిస్టు సత్యాగ్రహం 20కోర్కెలకు సంబంధించినది

ఆ కోర్కెలలో ప్రధానమైనకొన్ని ఇవి ప్రభుత్వ భాషగా తక్షణమే తెలుగును ప్రవేశపెట్టడం ప్రభుత్వవాడుకనుండి ఇంగ్లీషును తొలగించడం పరిశ్రమల్లో మేనేజింగ్ ఏజన్సీలను రద్దుపరచడం రాష్ట్రాల ఉద్యోగులకు కేంద్ర పే స్కేల్సును అమలుపరచడం లాభసాటిగాని వ్యవసాయంమీదపన్ను రద్దుచేయడం వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల నిర్ణయం ఉద్యోగ నిరుద్యోగ ఇన్స్యూరెన్స్ హయ్యర్ సెకండరీ వరకూ ఉచితవిద్య భూమి కమతాల గరిష్ఠ పరిమితి నిర్ణయం (సేద్యపు యూనిట్‌కు మూడు రెట్లు)

గుంటూరు జిల్లా రాజకీయ బాధితులకు భూముల పంపిణీ సమస్య

డిసెంబరులోగా పరిష్కరిస్తామని రెవెన్యూ మంత్రి హామీ ముఖ్యమంత్రికి మెమోరాండం కూడా

హైద్రాబాద్ సెప్టెంబర్ 24

రాష్ట్రమంత్రిమండలి అన్ని జిల్లాలలో సుమారు ఐదు వేల దరఖాస్తులు పరిష్కరింప బడవలసి యుండగా ఒక్క గుంటూరు జిల్లాలోనే 1062 మంది రాజకీయ బాధితులకు యింతవరకు భూములు కేటాయింపబడకుండుటవల్ల క్లిష్టముగానున్న గుంటూరుజిల్లాసమస్య శీఘ్రముగా పరిష్కరించుటకు అవసరచర్యలు తీసుకొనుటను గురించియు జిల్లా రాజకీయ బాధితులసంఘ కార్యదర్శి శ్రీ కారంచేటి విశ్వనాథం రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుతో గతవారంలో జరిపిన చర్చలఫలితముగా గుంటూరు జిల్లాలో అక్టోబరు ఆఖరుకు 420 మంది రాజకీయ బాధితులకు భూములు కేటాయించు కార్యక్రమము పూర్తి అగు అవకాశమేర్పడి మిగిలినవారి సమస్యలు డిశంబరులోగా పరిష్కారముచేయబడువట్లు రెవెన్యూమంత్రి వాగ్దానము చేసినట్లు తెలుస్తున్నది

ధనవంతుల ఆక్రమణలోగల ప్రభుత్వ భూములను స్వాధీనపరచుకొనుటలో అధికారులుచూపుచున్న అలసత్వమును గత 23 మాసములనుండియు ప్రభుత్వ ఉత్తర్వులు ఎలా ఖాతరు చేయబడకుండినదియు 2000 యకరములకు 6వ నెంబరునోటీసులు యీయబడియున్నను సదరు భూములను స్వాధీనపరచుకొనుటలో జరుగుచున్న అనవసర ఆలస్యమును శ్రీవిశ్వనాథం వివరించగా భూస్వాముల స్వాధీనమందున్న భూములను స్వాధీనపరచుకొనుటకు ప్రభుత్వము ఏమాత్రము వెనుకాడదనియు తక్షణచర్యలుతీసుకొనగలమనియు రెవెన్యూమంత్రి తెలిపారు భూములు కేటాయింపబడిన వారికి ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందని కూడా ఆయన అన్నారు

పల్నాడు తాలూకాలో అడవుల పేరుతో చలామణి అవుతున్న 2000 యకరములు వ్యవసాయ యోగ్యమైన భూములను అడవుల లెక్కలనుండిమినహాయించి రాజకీయ బాధితులకు యివ్వంచుడని శ్రీ విశ్వనాథం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి కూడా ఒక మెమోరాండము సమర్పించారు దానికి జవాబిస్తూ ముఖ్య మంత్రి ఆ భూములను అడవుల లెక్కల నుండి మినహాయించి రాజకీయ బాధితులకు యివ్వంచగలమనీ యీ సమస్య శీఘ్రముగా పరిష్కరించుటకు ప్రభుత్వము ఆతురతతో యున్నదనీ తెలిపారు

(ప్ర వి)

ఎంతో అందముగ కనపడండి
—బిన్నీవారి అసలైన సిల్కు జార్జెట్
చీరను కట్టుకోండి

మీరు బిన్నీవారి అసలైన సిల్కు జార్జెట్ చీరను కట్టుకొని చూడండి మీరు ఎంతో అందముగా కనపడతారు దాని అపురూపమయిన రంగులు వాడిపోవు లేక తగ్గిపోవు అది అసలైన సిల్కుతో నేయబడినది కనుక దాని మెత్తదనము మరియు సహజమైన తళతళలు చాలా కాలము ఉండును.
బిన్నీవారి జార్జెట్ సిల్కు చీరను మీ యిష్టమువచ్చినన్ని పార్లు ఉతుకుకొన్నా శీఘ్రమైన ఎండలో ఆరింపినా దాని రంగులు ప్రకాశవంతముగా ఉంటాయి మరియు దాని ముచ్చెట్ల పొగనుగ పాదాల మీద పరుతూ ఉంటాయి
అందముగ చాలా కాలము మన్నే బిన్నీవారి సిల్కు జార్జెట్ చీరలను ఎల్లప్పుడూ కొనండి!

బిన్నీవారి యితర సిల్కు చీరలు
మెత్తని సిల్కు చీరలు పుష్కలంగా దళమువంటి ఈ మెత్తని సిల్కు చీరలు బంగారు అంచు మరియు పరిక్రొత్త డిజైనులతో తళతళలాడే రంగులతో దొరకుతున్నాయి వీనిని యింటివద్ద ఉతుకుకోవచ్చును.
శ్రేష్ఠ సిల్కు చీరలు ఈ క్రొత్త దర్శనాగా ఉండే అసలైన సిల్కు చీరలు అందముగ ఒంటిమీద నిలుస్తాయి దివ్యమైన బంగారు అంచుగల డిజైనులతో దొరకుతున్నాయి
బిన్నీవారి అసలైన చీరలన్నీటిమీద బంగారు రంగులో యీ ముద్ర వేయబడియున్నది

బెంగుళూరు ఫ్యూరెస్ కాటన్ అండ్ సిల్క్ మిల్స్ లిమిటెడ్

దసరా, దీపావళి
సిర్సిల్క్
అధునికమైన డిజైన్లు
షార్క్‌స్కిన్ - బుప్పా
సాటిన్ - జా
సరిక్రొత్త స
సిర్సిల్క్
పాలార్ బంగ్ మ్యూజియం
పత్తర్‌గట్టి హైదా
-రుంగ్
(A A) పత్
14
బి ఆర్
*న
తారాగణం - దిలీప్‌కుమార్
లీలాచిట్నీస్,
దర్శకత్వం
బి ఆర్ ఛోప్రా
దిల్ షాద్ హైదరాబాదు
అజంతా సికింద్రాబాదు.
(Trupix) ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ విడుదల

9 వ మహత్తర వారము

రహత్ మహల్ హైద్రాబాదు
చౌదరి వరంగల్
తదుపరి మార్పు రీగల్ - హైద్రాబాదు
(Cima) (పూర్ణ రిలీజ్)

నేటి రాత్రి నేటి రాత్రి
హైద్రాబాద్ దృశ్యములకు అత్యుత్తమ వినోదమునకు నేడే తప్పక చూడండి
అనుపమ వారి ఎం.ఎల్.ఎ తెలుగు
తారాగణం సావిత్రి సూర్యకళ గిరిజ జగ్గయ్య గుమ్మడి రమణారెడ్డి
రమణమూర్తి (క్రొత్తనటుడు) ఖుర్షీద్ (క్రొత్త నటి)
సాగర్ హైద్రాబాదు
ప్యారమౌంట్ ఎకింద్రాబాదు
మార్కండేయ వరంగల్
Trupu విజయ విడుదల

సెంట్రల్ రైల్వే

వేలం అమ్మకపు ప్రకటన

1890 భారత రైల్వేల చట్టం IX లోని 55 56 అంశముల ప్రకారం భారీ ఎత్తున వున్న క్లెయిమ్ చేయని డెలివరీ చేయని సామాన్యమైన వస్తువులు వంటచెరకు యంత్ర విభాగాలు తదితర చిల్లర సామాన్లు వంటివి 19 7 అక్టోబరు 10 వ తేదీ గురువారం నాడు పగలు 10 గంటలకు హైదరాబాద్ రైల్వే స్టేషన్ గూడ్స్ షెడ్‌లో బహిరంగంగా వేలం వేయబడును డబ్బు చెల్లించుటకు షరతులు అక్కడి కక్కడే రొక్కం చెల్లించవలెను సరియైన మొత్తమును మాత్రమే చెల్లించవలెను అధిక విలువలు గల్గిన నోట్లు తీసుకొనబడవు

వేలం వేయదలచిన సామాన్ల విషయమై వాటి స్వరూపస్వభావాల వివరణకు గాని ప్రమాణాలకు గాని రైల్వే అధికారులకు ఎట్టి పూచీలేదు ఇంతేగాక ఎట్టి కారణం పేర్కొనకుండానే వేలంకొరకు లీసుకొని రాబడిన వస్తువులలో దేనినైనా రైల్వే అధికారులు వేలం వేయక పోవచ్చు హైదరాబాద్ రైల్వే స్టేషన్ గూడ్స్ షెడ్ యొక్క చీఫ్ గూడ్స్ క్లార్క్ నుంచి పూర్తి వివరాలు పొందవచ్చును అక్టోబర్ [illegible]



అనుపమావారి ఎం. ఎల్ ఎ చిత్రం ప్రివ్యూ రోజున (20–9–1957) తీయబడిన చిత్రం ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి ఆహూతులకు దర్శక–నిర్మాత శ్రీతిలక్ మెనర్స్ ఎస్ పార్థసారథి బి ఆర్ పటేల్ బి మరిదెశ్వరరావు (విజయ డిస్ట్రిబ్యూటర్స్ భాగస్వాములు) స్వాగత మిచ్చారు

నగరాభివృద్ధి పనులు

మున్సిపల్ వర్క్స్ కమిటీచే వివిధ మొత్తాల మంజూరి

హైదరాబాద్ సెప్టెం 25

మైసారమ్ ఈద్‌బజారు దబీర్ పూరాలలో మురుగు కాల్వల రిపేరుకు నిర్మాణానికిగాను హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వర్క్స్ కమిటీ రు 22200 మంజూరు చేసినది ఇంకా మైసారమ్ ఈద్‌బజార్లలో వీధిలైటు స్తంభాల వేయడానికి రు 4700 మంజూరు చేయబడినవి ఘోషాకటోవద్ద సి రోడ్ వేయడానికి రు 10వేలు రుషఫా ఈద్‌బజారు లింగంపల్లి రు పాయఖానాల నిర్మించడానికి 5750 మంజూరు చేయబడినవి

సమితిలో చైనాకు ప్రాతినిధ్యం

భారత ప్రతిపాదన నిరాకరణ

న్యూయార్క్ సెప్టెం 25

సంయుక్త రాజ్యసమితిలో చైనా ప్రజా రిపబ్లిక్‌కు సభ్యత్వం కొరకై భారతదేశం చేసిన ప్రతిపాదనను జనరల్ అసెంబ్లీ నిరాకరించినది జనరల్ అసెంబ్లీ యొక్క ప్రస్తుతసమావేశంలో ఈ అంశాన్ని చర్చకు ఉంచడం అంత ప్రయోజనకారి కాదని అభిప్రాయపడనైనది

భారత ప్రతిపాదనను బలపరుస్తూ ఇథోపియా హంగేరీ బల్గేరియా ప్రతినిధులు వ్యతిరేకంగా పెరు గేటిమాలా ప్రతినిధులు మాట్లాడారు భారత ప్రతిపాదనను బలపరుస్తూ 27 రాజ్యాలు వ్యతిరేకిస్తూ 47ఓట్లు ఇచ్చాయి 7 రాజ్యాల ప్రతినిధులు ఓటింగ్‌లో పాల్గొనలేదు

విదేశీ నాణెపు కొరత

పూడ్చుటకు పంచసూత్ర పథకం

సూరత్ సెప్టెంబర్ 25

ప్రభుత్వమునకుగల విదేశీ నాణెపు కొరతను పూడ్చేందుకు అయిదు అంశాలతో కూడుకొన్న కార్యక్రమాన్ని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి మనూభాయ్ షా ప్రతిపాదించారు అవి (1) పిలియనంతగా దిగుమతుల తగ్గించడం (2) దిగుమతి చేసుకొనే సరుకులకు మారుగా దేశీయ ఉత్పత్తుల వాడటం (3) డబ్బు చెల్లించకుండా ప్రత్యామ్నాయ పద్ధతులద్వారా సరుకుల తెప్పించుకొనుట (4) ఎగుమతుల ప్రోత్సాహించడం (5) విదేశాలనుండి పరపతి సౌకర్యాలు పొందడం

సూరత్ చేంబర్ ఆఫ్ కామర్స్ త్రైమాసిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీషా యుద్ధకాలంలో వలె విలియనంతగా దిగుమతుల తగ్గించుకొని దేశీయ సరకులతోనే సరిపుచ్చుకొమ్మనిఅన్నారు ఎక్కువఉత్పత్తిని సాధించి విదేశాలకు ఎగుమతుల చేయాలని ధరల తగ్గించి సరుకుల నాణ్యతను పెంపొందించాలనికోరారు

ఇంకా షా ఈవివరాల తెలిపారు

1947లో 15వందల మగ్గాలు అర్టు సిల్కును ఉత్పత్తి చేస్తుండేవి ఇప్పుడు 50వేల మగ్గాలు అర్టు సిల్కును ఉత్పత్తి చేస్తున్నాయి ఇందు 16 వేలు ఒక్క సూరత్‌లోనే ఉన్నాయి 1947లో అర్టుసిల్కు వాడకం 40లక్షల పౌండ్లుం డేది ఇప్పుడు ఇది 7కోట్ల పౌండ్లకు పెరిగినది తొలి ప్రణాళికలో 27 మిలియన్ పౌండ్ల అర్టుసిల్కు నూలు ఉత్పత్తిని సాధించాము ఇప్పుడు ఈప్రమాణం 68 మిలియన్ పౌండ్లకు పెట్టుకోబడినది

ధరలు పెరిగాయి

(1వ పేజీ తరువాయి)

ధరలు నిర్ణయించడం మధ్యలో చేయరాదు పంటలు వచ్చిన నాటి నుండే ధరల స్థిరీకరణ జరగాలి అని కూడా సూచించబడింది

రైతులే దాచుకుంటున్నారు

ఒకప్రశ్నకు సమాధానమిస్తూ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వైకారాయణమూర్తి మిల్లర్లంతా కలిసి స్టాకుచేయగల మొత్తం మూడు లక్షల టన్నులను మించదని తెలిపారు ప్రస్తుతం లక్షటన్నుల వరకే స్టాకుఉంటుంది. ప్రభుత్వం 7 లక్షల వరకు స్టాకులో ఉన్నట్లు ఆరోపిస్తున్నది కాని లక్షన్నర టన్నులు మార్కెటులోకి వెళ్లాయి కాగా 3 లక్షలు లేదా మూడున్నర లక్షల టన్నుల ధాన్యం రైతులవద్దనే ఉందని ఆయనా తేల్చారు

పావలా లాభిస్తేచాలు

ఆంధ్ర ప్రదేశ్‌లో 600 వరకూ రైస్ మిల్లులున్నాయనీ వీటిని నడుపడానికి కనీసపు కెపాసిటీగల మిల్లులోనే 500బస్తాల సప్లయికి3500బస్తాల స్టాకు అవసరమనీ కాబట్టి ప్రస్తుత నష్టపు ధరలకు మిల్లర్లు కట్టుబడజాలని పరిస్థితి కేంద్ర ప్రభుత్వ జోక్యం వల్ల ఏర్పడిందనీ వివరించబడింది గత పదేండ్లలో బ్యాంకులనుండి రైతుకు యీయేడు లభించినంత సహాయం ఎన్నడూ లభించలేదు ఈ ఆసరాతో రైతు ధాన్యం సప్లయి చేయకపోతే మిల్లులు నడిపించు కోడానికి ఒరిస్సా నుండి కూడా ధాన్యంకొని పనిచేశాం అని శ్రీ నారాయణమూర్తి చెబుతూ మిల్లర్లు అధిక లాభమార్జించడం లేదనీ ఖర్చులన్నీ పోను బస్తాకు పావలా లాభంఉంటే చాలు సమకుంటారనీ అన్నారు

ప్రస్తుతం ధర బస్తా 89 వరకూ ఉంటే తమకు గిట్టుబాటవుతుందని ఒకప్రశ్నకాయన జవాబిచ్చారు సాధారణంగా వడ్లరేటుకు బియ్యం రేటు ఒకటిన్నర రెట్లుంటుంది

చాళ్వాయి పంటలవల్లనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మిగులు రాష్ట్రమవుతున్నది కాగా యీ పంటల్లోని రకాలు స్థానికంగా అమ్మే వీలులేక అవి సానిక వాడకంలోనివి కావు బెంగాల్ కేరళలకే ఇవిపనికివస్తాయి బోనస్ వద్దనివల్ల కేరళనుండి సరైన ప్రోత్సాహం లభించడం లేదు ఇక మిల్లర్ల దగ్గరఉన్న లక్షటన్నులస్టాకయినా స్థానికావసరాలకు అనువైనది కాదు అని కొన్నిప్రశ్నలకు శ్రీ లింగరాజు జవాబిచ్చారు రెండు నెలల్లో యీ స్టాకు విడుదల కాకుంటే పనికి రాకుండా పోతుందని కూడా ఆయన అన్నారు

రిటర్నిస్టులు

విజయవాడలోని కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖ జాయింటు డైరెక్టరు ద్వారా జారీఐన ప్రభుత్వధరల ఒప్పందపత్రాలు ఉత్తర్వులను ఖాతరు చేస్తూ కాకెల్లిగూడెంలోని శ్రీ జయరామ రైస్ అయిల్ మిల్స్ (శ్రీ కె సుబ్బరాజు) శ్రీ కృష్ణా రైస్‌మిల్స్ (సేర్ బన్సీలాల్) వారు పెట్టుకున్న రిటర్నుల్ని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు అంగీకరించింది ఈ విషయంకూడా నేడుపత్రికా గోష్ఠిలో వెల్లడించబడింది

స్థానిక పరిపాలన

పర్యటన

హైదరాబాద్ సెప్టెం

ఆంధ్ర ప్రదేశ్ స్థానిక స్వపరిపాలనా శాఖామాత్యులు శ్రీ కె బ్రహ్మానందరెడ్డిగారు అక్టోబర్ 1వ తేదీనుండి వరలో ప్రకటించబడినట్లు విమానంగాక జి టి ఎక్స్‌ప్రెస్‌లో తిరిగి ప్రయాణమవుతారు తిరిగి అక్టోబర్ 8వ తేదీ హైదరాబాదుకు వస్తారు.

మహత్తరమైన 10 వ సంయుక్త వారము

కుటుంబీయుల ఆకర్షించు ఉత్తమ కథానిక

ఇంపైన సంగీతం మనోహర నృత్యములు గల మేటి చిత్రం

నరసూ వారు సమర్పించు

భలే అమ్మాయిలు

తారాగణం ఎన్ టి రామారావు సావిత్రి గిరిజ రేలంగి జగ్గయ్య గుమ్మడి

రాజేశ్వర్ సికింద్రాబాదు — కమల్ హైదరాబాదు

మరియు లక్ష్మి - వరంగల్

అతి త్వరలో

రాజశ్రీ వారి

"సతీ అనసూయ"

(తెలుగు)

డా॥ అంజలి ఎన్ టి రామారావు జమున, రేలంగి, గుమ్మడి

(Cima) రాజశ్రీ రిలీజ్

ఆదర్శ గాంధీజమే మన సామ్యవాదం

యూనివర్సిటీ సెమినార్‌లో డా॥ వి కె ఆర్ వి రావు నిర్వచనం

హైదరాబాద్ సెప్టెం 25

సాధన అహింస పార్లమెంటరీ విధానాలమీద ఆధారపడి నిర్మాణమయ్యే సమాజమే సామ్యవాదరీతి సమాజం అని ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్న సెమినార్‌లో ప్రసంగిస్తూ ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా వి–కె–ఆర్–వి– రావు నిర్వచించారు– సభకు లక్నో యూనివర్సిటీ ప్రొఫెసర్ డా॥బి–డి–ప్రసాద్ అధ్యక్షత వహించారు

భారత జాతీయ కాంగ్రెస్ అవడి సమావేశపు తీర్మానాన్ని ప్రస్తావించి డా రావు సామ్యవాదరీతి సమాజమంటే ఏమిటో వివరించారు– దీన్ని గురించి ఒక స్పష్టీకరణగాని డాక్యుమెంటుగాని లేదు సత్వరమైన మార్పు నకై ప్రభుత్వం జాతిముందు ఒక లక్ష్యాన్ని ఉంచినమాట నిజమే విదేశీయులకు సామ్యవాద వ్యవస్థ అంటే కొంత అగమ్యగోచరంగా ఉంటుంది అమెరికాలో దురర్థమే చేసుకున్నారు సామ్యవాద సమాజలక్ష్యాన్ని కమ్యూనిజంతోనో టోటలిటేరియనిజంతోనో భావనిమంత్రీకరణంతోనో సమానంగా పోల్చి క్లిష్టపరిచేప్రయత్నాలున్నాయి– సోషలిజం అంటే జాతీయీకరణమనీ అధికపన్నులు విధించడమనీ ధనికుల్ని రూపుమాపడమనీ కొందరనుకుంటున్నారు ముఖ్యంగా సామ్యవాదపదం వాడినప్పుడు కార్టుమార్కు జ్ఞాపకం వస్తాడు– వర్గపోరాటం హింసాతత్వము నియంతృత్వస్థాపనా – యివన్నీ మనస్సునకు తట్టుతాయి– కాని భారతీయ సామ్యవాదం ఇటువంటిదికాదు ప్రతి సమాజంలోను ధనిక బీదవారాలు తప్పవు మొదటి తరగతివారు రెండో తరగతి వారిని అణచజూడడం తప్పదు– కాగా కాంటలిస్టు సమాజంలో పార్లమెంటరీ విధానమంటే అర్థం లేదు ప్రభుత్వం కాంటలిస్టులచేతల్లో ఉన్నప్పుడు కార్మికవర్గాన్ని ఎన్నికల ద్వారా పైకిరానివ్వడమంటు జరుగదు అందువల్ల విప్లవం సాధించబడుతుంది ఆదర్శ కమ్యూనిస్టు సమాజమంటే ఆదర్శ గాంధేయవాదం వంటిదే– ఆ ఆదర్శసమాజంలో వర్గపోరాటాలుండవు వర్గాలే ఉండవు లర్లండ్ స్వీడ్జర్లండ్లలోని పార్లమెంటరీ విధానాల్లో వర్కర్లకు ట్రేడ్ యూనియన్లకు మెజార్టీ కొంత ఉంది ఇక ఇండియామాట అంటారా వర్గచైతన్యం ఉన్నది కాబట్టి పునర్నిర్మాణం జరగాలి ప్రధాని నెహ్రూ సామ్యవాదం పేరుతో రష్యా చైనాల దారి తొక్కుతారని కొందరు విదేశీయులు అనుమానపడుతున్నందున మన సామ్యవాద రీతి సమాజమంటే ఎమిటో కచ్చితంగా నివేదించాల్సి ఉంది సామ్యవాదరీతి సమాజ భావన గాంధీజీ కల్పించినదే కాకు మార్క్సిజం గాని లెనిన్ నుండి గాని లేదా స్టాలిన్ నుండిగాని గ్రహించినదికాదు.సాధన అహింసలమీద మన సామ్యవాదం ఆధారపడుతుందేగాని విప్లవం నియంతృత్వాలమీద కాదు రష్యా చైనాల సామ్యవాదానికి ఇండియా సామ్యవాదానికి గల ప్రధాన భేదం ఇదే అని డా॥వి కె ఆర్ వి రావు చెప్పారు

అలహాబాద్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొ॥ ఓ ఎ భట్నగర్ స్వాగతోపన్యాస మిచ్చారు

రేపే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల

బాంబె పత్రికలు ప్రజలచే పొగడబడినది

టైమ్స్ ఆఫ్ ఇండియా

అద్భుతమైన కథ- శ్రావ్యమైన సంగీతము మధుబాల అత్యద్భుతముగా నటించిన చిత్రం

భారత్ జ్యోతి

ఈ చిత్ర నిర్మాణమునకు నంద చాల శ్రమ తీసుకున్నాడని చెప్పుటలో అతిశయోక్తి లేదు

నందా ఫిలిమ్స్ వారి

ఢాకా - కి - మల్ మల్

తా॥ మధుబాల కిషోర్ కుమార్ జీవన్ సజ్జన్ ఓంప్రకాశ్ అమీర్ బాయ్

నిర్మాత దర్శకుడు జె కె నంద సంగీతము, ఓ పి నాయర్

దీపక్ మహల్ హైద్రాబాదు — కమల్ హైద్రాబాదు — తాజ్ మహల్ మల్లేపల్లి

రూపమ్ ఎక్చర్స్ రిలీజ్

(Trup x)

ము

ఫిలిమ్స్

ప్ర సాధి

కుమార్

రణ్ అనూప్‌కుమార్

అమర్‌నాథ్ షమ్మి

ధుమల్ (న్యూఢిల్లీఫేమ్)

దర్శకత్వం ఆర్ ఎస్ తార

సంగీతం బులోసరాని

ప్ర భా త్ హైద్రాబాదు — చి త్రా సికింద్రాబాదు

మరియు ప్ర కా శ్ గుల్బర్గా

భారత్ ఫిలిమ్ ఎక్స్ఛేంజి విడుదల

రేపు ఉ॥ 11-30 గం॥ లకు మహత్తరమైన విడుదల

నాట్యరాణి – వైజయంతిమాల వెండి తెరమీదకు వచ్చుచున్నది

బాంబే నగరములో పేరొందిన మహోజ్వల చిత్రము

సంగీత నృత్య వినోదములకు సాటిలేని చిత్రము

ఎమ్ వి రామన్ వారి * ఆశా *

(మహత్తర గేవాకలర్ & టెక్నికలర్ నృత్యములు)

తారాగణం వైజయంతిమాల & కిషోర్‌కుమార్

ప్రాణ్ లలితాపవార్ నైన ఓంప్రకాష్

నిర్మాత దర్శకుడు ఎం వి రామన్ — సంగీతం సి రామచంద్ర — కథ జవర్ ఎన్ సీతారామ్

నృత్యములు షోహన్‌లాల్ బి మోహన్‌లాల్

ఒకే పర్యాయము

లిబర్టి హైద్రాబాద్ — రాయల్ హైద్రాబాదు

గమనిక రెండు థియేటరులలో హెచ్చుతరగతులకు ఉ॥ 11–0 గం॥ నుండి 1–0 గం॥ వరకు ఆటల సమయమున అడ్వాన్సు బుకింగ్ శుక్ర శని ఆదివారములు 4 ఆటలు ఉ॥ 11-30 3–0 6-15 9-30 గం॥

(Trupix) జగన్ పిక్చర్స్ రిలీజ్

సెంట్రల్ రైల్వే

సెంట్రల్ రైల్వే కొన్ని సెక్షన్లపైన ప్యాసెంజర్ ట్రాఫిక్ ఛార్జీలకు మైలేజి తగ్గింపు

గ్వాలియర్ శివపురి గ్వాలియర్ ఎటోపూర్ కలన్ సెక్షన్ల పైన ప్యాసెంజర్ ట్రాఫిక్‌కు సంబంధించి లోకల్ మరియు త్రూ బుకింగ్‌లలో ఛార్జీ చేయబడు అధిక మైలేజీలు మార్చబడినవని తెలుపబడుచున్నది 1957 మే 1 నుండి అమలులో యున్న లోకల్ మరియు కోచింగ్ జంక్షన్ మైలేజి టేబుల్స్‌లో చూపబడిన ప్రకారము అన్ని యితర కోచింగ్ ట్రాఫిక్ పనసరించి ప్యాసెంజర్ ట్రాఫిక్‌కు (లోకల్ త్రూబుకింగ్‌లలో) మైలు ఛార్జీ నిర్ణయించబడినది అదే సమయమునుండి కుర్డువాడి మిరాజ్ మరియు కుర్డువాడి లాతూర్ సెక్షన్లపై లోకల్ త్రూ బుకింగ్‌లలో ప్యాసెంజర్ గూడ్సు ట్రాఫిక్‌లపై అధిక మైలేజి ఛార్జీని రద్దు పరచడమూ ఉపసంహరించడమూ జరిగింది 1957 మే 1 నుండి అమలులోనున్న లోకల్ మరియు కోచింగ్ జంక్షన్ మైలేజి టేబుల్స్‌లో చూపినట్లు ప్యాసెంజరుకు తప్ప ఇతర కోచింగ్ ట్రాఫిక్ పనసరించి (లోకల్ త్రూ బుకింగ్‌లలో) ప్యాసెంజర్ గూడ్సు ట్రాఫిక్‌కు మైలేజి ప్రకారము అసలు ఛార్జీ వసూలు చేయబడును

దిగువ నుదాహరించిన ప్రకారము నేరల్ మధెరన్ స్టేషనుల మధ్య వివిధ రవాణాలకు ఛార్జీ వసూలు చేయుటకు దూరము సవరించబడినది

(1) ప్రయాణీకులు లగేజికి	89 మైళ్ళు
(2) ప్రయాణీకులు లగేజి మినహా ఇతర కోచింగ్ ట్రాఫిక్‌కు	91
(3) వంట చెఱకు బొగ్గు కోక్ల గూడ్సు ట్రాఫిక్‌కు	117

1957 మే 1 నుండి అమలులోనున్న కోచింగ్ గూడ్సు ట్రాఫిక్‌కు లోకల్ జంక్షన్ మైలేజి టేబుల్స్‌లో నేరల్ స్టేషన్‌కు ఎదురుగా చూపబడిన దూరమునకు పై నుదాహరించిన దూరమును కలిపినచో మధెరన్ ఇతర స్టేషనుల మధ్యన ఇతర విదేశీ రైల్వేలయందు ట్రాఫిక్‌కుఛార్జీ వసూలుచేసే మైలేజి వివరములు లభించగలవు

Edited Printed and Published by N Narotham Reddy M A for the Golkonda Publications Lt at the Golkonda Press Hyderabad